

2వ పేజీలో...

టేకాఫ్ అయిన కాసేపటికే..

## అమెరికాలో కూలిన మరో

# విమానం..

ఫిలడెల్ఫియా: అమెరికాలో మరో విమానం ప్రమాదానికి  గురైంది. రెండు రోజుల క్రితం వాషింగ్టన్ సమీపంలో ఓ ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్‌ను ఢీకొట్టడంతో 67 మంది మృతిచెందిన విషయం తెలిసింతే. తాజాగా ఫిలడెల్ఫియాలో ఓ చిన్న ప్రైవేటు విమానం కుప్పకూలింది. శనివారం ఉదయం 4.36 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫిలడెల్ఫియా విమానాశ్రయం నుంచి చిన్న జెట్ విమానం టేకాఫ్ అయింది. అయితే కొద్ది సేపట్లోనే ఓ షాపింగ్‌మాల్ సమీపంలో కుప్పకూలింది.



2వ పేజీలో...

రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

# రూపకల్పన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : వేతన జీవులకు ఊరట కలిగిస్తూ.. చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహమిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.

- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



నిర్మలమ్మ బడ్జెట్‌కు ప్రధాని

# ప్రశంసలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బ్జడెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలమ్మను ప్రశంసించినట్లు తెలుస్తుంది. పార్లమెంట్‌లో బ్జడెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలాసీతారామన్ కూర్చున్న ప్రదేశానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 'అందరూ మిమ్మల్ని ప్రశంసిస్తున్నారు. బ్జడెట్ చాలా బాగుంది' అని మోదీ ఆమెతో పేర్కొన్నట్లు తెలుస్తుంది. మరోవైపు.. బ్జడెట్ ప్రసంగంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. 'ప్రధాని నరేంద్ర మోదీ హృదయంలో మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ చోటు ఉంటుంది. ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడంలో దోహదపడుతుంది' అని ఆయన ట్వీట్ చేశారు.



2వ పేజీలో...

బడ్జెట్‌పై కాంగ్రెస్

# పెదవి విరుపు

## బీహార్ ఎన్నికల కోసం మాత్రమే తాయిలాలు ఎక్స్ వేదికగా జైరామ్ రమేశ్ విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై విమర్శలు గుప్పించింది. 'బడ్జెట్' రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని.. దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొంది. 'వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈ, పెట్టుబడులు, ఎగుమతులు.. అనే నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పని చేస్తాయన్నారు. కానీ, చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పింది. త్వరలో బిహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. తమ ప్రయోజనాల కోసమే కేంద్రం ఆ రాష్ట్రంలో బొనాంజా ప్రకటించింది' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు.



- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్

బడ్జెట్‌లో తెలంగాణకు

2వ పేజీలో...

# తీవ్ర అన్యాయం

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.  కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు.  గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది.



దాలరును మారిస్తే

## తీవ్ర పర్యవసానాలు

బ్రిక్స్ దేశాలకు

# ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్ : అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రధాన వినిమయ కరెన్సీగా డాలర్ పాత్రను మార్చాలన్న ఆలోచనలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రిక్స్ దేశాలనుద్దేశించి మరోసారి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. డాలరు రహిత వాణిజ్యానికి యత్నిస్తే, బ్రిక్స్ దేశాల ఎగుమతులపై వంద శాతం సుంకాలు విధిస్తామని మరోసారి బెదిరించారు. కొత్త బ్రిక్స్ కరెన్సీని సృష్టించబోమని లేదా డాలరు స్థానంలో మరే ఇతర కరెన్సీని బలపరచబోమని ఆ దేశాలు హామీ ఇవ్వాల్సి వుంటుందని అన్నారు. లేనిపక్షంలో వారిపై వంద శాతం టారిఫ్‌లు విధిస్తామని, అమెరికా ఆర్థిక వ్యవస్థలో విక్రయాలకు ఇక గుడ్‌బై చెప్పాల్సి వస్తుందని హూంకరించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.




బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు

# పెద్దపీట

2వ పేజీలో...

- విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు
- ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం
- మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

## మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ





2వ పేజీలో...

రాష్ట్రపతికి బడ్జెట్ అందజేసిన

# నిర్మలా సీతారామన్

- బడ్జెట్ విశేషాలను ద్రౌపది ముర్మూకు వివరించిన కేంద్ర మంత్రి
- పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి రాష్ట్రపతి అనుమతి
- కేంద్రమంత్రికి స్వీటు తినిపించిన రాష్ట్రపతి ముర్ము

రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫెనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

**ఢిల్లీ:** పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయ్యారు. ఉదయం అధికారులతో కలిసి రాష్ట్రపతి భవన్ కు వెళ్లిన కేంద్రమంత్రి.. బడ్జెట్ ను రాష్ట్రపతికి అందజేశారు. బడ్జెట్ లోని కీలక వివరాలను వివరించి పార్లమెంట్ లో ప్రవేశపెట్టడానికి అనుమతి కోరారు. బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అనుమతిస్తూ రాష్ట్రపతి ముర్ము కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు స్వీటు తినిపించారు. రాష్ట్రపతితో సమావేశం ముగిసిన తర్వాత ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర మంత్రి పార్లమెంట్ కు చేరుకున్నారు. మరికాసేపట్లో లోక్ సభలో కేంద్ర మంత్రి బడ్జెట్ ను ప్రవేశపెట్టి ప్రసంగించనున్నారు.

# మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్దిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ది చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ది చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ది తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ది చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ది చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షలమంది లబ్దిపొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బ్జడెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మొదటిపేజీ తరువాయి...

ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు

మొదటిపేజీ తరువాయి...

మన్మోహన్‌సింగ్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలు కోరుకున్న 2010 నాటి న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌ను నాడు అరుణ్ జైట్లీ సూచనల మేరకు భాజపా దెబ్బతీసిందని మరో పోస్టులో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించేందుకు.. తాజాగా ఆర్థిక మంత్రి చట్టాన్ని సవరించనున్నట్లు ప్రకటించారని ఆరోపించారు. బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ కూడా స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నించారు. అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని, అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# టేకాఫ్ అయిన కాసేపటికే.. అమెరికాలో కూలిన మరో విమానం..

మొదటిపేజీ తరువాయి...



ఫిలడెల్ఫియా: అమెరికాలో మరో విమానం ప్రమాదానికి గురైంది. రెండు రోజుల క్రితం వాషింగ్టన్ సమీపంలో ఓ ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్‌ను ఢీకొట్టడంతో 67 మంది మృతిచెందిన విషయం తెలిసింతే. తాజాగా ఫిలడెల్ఫియాలో ఓ చిన్న ప్రైవేటు విమానం కుప్పకూలింది. శనివారం ఉదయం 4.36 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫిలడెల్ఫియా విమానాశ్రయం నుంచి చిన్న జెట్ విమానం టేకాఫ్ అయింది. అయితే కొద్ది సేపట్లోనే ఓ షాపింగ్‌మాల్ సమీపంలో కుప్పకూలింది. దీంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి నివాస సముదాయాలకు వ్యాపించడటంతో పలు ఇండ్లు, కార్లు దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు ఉన్నట్లు తెలుస్తున్నది. వారంతా మరణించి ఉంటారని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు వెల్లడించారు. మృతులు మరింత పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రమాద స్థలం విమానాశ్రయానికి 5 కిలోమీట్ల దూరంలో ఉందని చెప్పారు. విమానం టేకాఫ్ అయిన 30 సెకన్లలోనే కూలిపోయిందన్నారు. ఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని వెల్లడించారు. అది మెడికల్ ట్రాన్స్‌పోర్ట్ జెట్ అని తెలిపారు. విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే రాడార్‌తో సంబంధాలు తెగిపోయాయని చెప్పారు. కాగా, విమాన ప్రమాదంపై నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ దర్యాప్తు చేపట్టింది.

# బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి...




న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బ్జడెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా 6 రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాంమని స్పష్టం చేశారు.అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని.. ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపర్చామన్నారు. ఈ బ్జడెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీనివల్ల అదనంగా కోటి మందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏమీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ వెల్లడించారు. 'ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం. ఈ బ్జడెట్‌లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చాం. అవసరమైన మూలధన వ్యయం కల్పించాం' అని ఆర్థిక మంత్రి వివరించారు.

## నిధులు ఇవ్వనివారే పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటు : శాప్ ఛైర్మన్ రవి నాయుడు

అమరావతి,ఫిబ్రవరి1: గతంలో వైసీపీ నేతలు ఫీజు రీయింబర్స్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకుండా, ఇప్పుడు పోరుబాట పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటని శాప్ ఛైర్మన్ రవి నాయుడు విమర్శించారు. శనివారం కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలోని డీఎస్ఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఈ అంశాన్ని రాజకీయంగా వినియోగించుకుని ప్రజల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ పథకం ద్వారా ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని జగన్ తన ప్రభుత్వంలో నీరు గార్చారని రవి నాయుడు అన్నారు. వారి వల్ల అనేక మంది విద్యార్థులు డబ్బులు కట్టలేదని, వారికి సంబంధించిన రెండు లక్షల సర్టిఫికెట్లు ఇంకా కాలేజీల్లోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అవుతుందని, విద్యార్థులు వైసీపీ నేతల డైవర్షన్ పాలిటిక్స్ నమ్మోద్దని సూచించారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ. 119 కోట్ల స్కాం జరిగిందని పేర్కొన్న రవి నాయుడు, దీనిపై సీబీఐ ఎంక్వైరీ జరపాలని కోరారు. "మాజీ మంత్రి రోజా, మాజీ షాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, చివరికి జగన్ పై కూడా చర్యలు తీసుకోవాలి" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నారైలు ఏపీ క్రీడాకారులను దత్తత తీసుకోవాలని రవి నాయుడు అభ్యర్థించారు. మీకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక గౌరవం ఇస్తుందని ఆయన అన్నారు. ఈ క్రమంలో క్రీడాకారుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో చేస్తున్న పథకాలను వివరించారు. కర్నూలులో రెండు క్రీడా సముదాయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. "క్రీడాకారులకు ఒక్కో జిల్లాకు ఒక్కోరకం డ్రెస్ కోడ్‌లతో దుస్తులు, ఖర్చులకు ప్రభుత్వం డబ్బులు ఇస్తోంది. మంత్రి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రవి నాయుడు అన్నారు.

జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుమతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్పి ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని ):** చిత్తడినేలలు అనే పదం విన్నవారే తక్కువ . ఇక ఆ చిత్తడినేలల ప్రాముఖ్య గురించి తెలిసిన వారు బహు తక్కువ . దాను ఫలితవే అతి వేగంగా అంతరించిపోతున్న చిత్తడినేలలు , భౌగోళికపరంగా , జీవ వైవిధ్య పరంగా చిత్తడినేలలు ఎంతో కీలకమైనవి . సముదర తీరప్రాంతాలలోనైనా , నదుల ప్రాంతాలలోనైనా సంవత్సరం లో అధిక కాలము నీరు నిలిచివుండి , తోతు తక్కువగా ఉండే ప్రదేశాలను చిత్తడి నేలలు గా పిలుస్తారు . మంచినీటి , ఉప్పునీటి సరస్సులు , మడ అడవులలు కలిగిన సాగర సంగమ ప్రాంతాలు , బురద కయ్యలు , ఉప్పునీటి కయ్యలు , ప్రవాహాలు కలిగిన ప్రాంతాలు వంటివన్నీ చిత్తడి నేలల కిందకే వస్తాయి . జలవనరులు మానవాళి మనుగడకు ఎంతో కీలకం . అందుకే మానవ సంస్కృతి నదీ తీరాలలోనే విలసిల్లినది . సింధు , గంగానది , కృష్ణానదీ , గోదావరీ నదీతీరాలలోనే విలసిల్లినది . నేడు మహానగరములు గా భాసిల్లుతున్న కలకత్తా , ముంబయి , చెన్నై , టోకియో, న్యూయార్క్ వంటివన్నీ జలవనరుల ఆధారముగా ఎదిగినవే , అన్ని దిక్కులనుండి అక్కడికి ప్రజలను ఆకర్షించడానికి మూలము ఆ నగరాల ఆర్థికసంపద అయితే , ఆ ఆర్థిక సంపదను అందించినది ఆ ప్రాంతాలలో ఉన్న చిత్తడి నేలలే . ఒక ప్రాంత ఆర్థికవ్యవస్థలో చిత్తడి నేలలు కీలక పాత్ర వహిస్తాయి. సముద్రతీరం లో ఉన్న చిత్తడినేలలు ఆ ప్రదేశానికి స్థిరత్వాన్నిస్తాయి . అలల తాకిడికి ఆ నీటికి , భూమికి అనుసంధాన ప్రాంతంగా ఉండే ఈ చిత్తడినేలల ప్రాముఖ్యతను అర్థము చేసుకోలేకపోయిన ప్రజలు తమ ఆవాసాల విస్తరణలో చిత్తడి నేలలను మింగేయసాగారు . ముంబయి నగరం ఈ స్థాయికి విస్తరించిందంటే దానివెనక మాయమయిన చిత్తడి నేలలనేకము ఉన్నాయి . చిత్తడి నేలలు ఆక్రమించి , మట్టితో కప్పి తమ భవన నిర్మాణానికి వాడుకోవడం మొదలు పెట్టేరు . ఒకప్పుడు చిత్తడి నేల ఆడవులుగా ఉన్న ముంబయి ప్రాంతం లో నేడు కాంక్రీటు భవనాలు నిలిచాయి . ఇది కేవలము మనదేశానికి సంబంధిన సమస్యకాదు . ప్రపంచవ్యాప్తం గా పారిశ్రామిక అభివృద్ధితో తరిగిపోతున్న చిత్తినేలలను గుర్తించి అంతర్జాతీయ వేదిక ఒక ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేసింది . 1971 ఫిబ్రవరి 02 న చిత్తడి నేలల మీద ప్రపంచ దృష్టి మళ్ళించే సదస్సు ఇరాన్ దేశములో రామ్‌సార్ పట్టణములో జరిగింది . కాస్పియన్ సముద్రతీరం మీదున్న అ రామ్‌సార్ జరిపిన చర్చల ఫలితం గా ప్రపంచం లోని దేశాలన్నీ తమ తమ దేశాల్లోని కీలక చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణ కు అవసరమైన చర్యలు చేపట్టాలని తీర్మాణము చేసారు . ప్రత్యేక చట్టాలతో వాటిని రక్షించాల్సిన భాద్యత ప్రభుత్వాలపైన పెట్టింది . అయినా చిత్తడి నేలల మీద దృష్టి 1997 వరకు కేంద్రీకరించబడలేదు .తొలిసారిగా ప్రపంచ చిత్తడినేలల దినోత్సవాన్ని 1997 లో ఫిబ్రవరి 02 న జరిపారు . నాటి నుండి ప్రతియేటా ఈ దినోత్సవం జరుగుతోంది . ఒక్కొక్క సంవత్సరము ఒక కొత్త అంశం మీద దృష్టి పెడుతూ ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు .

# నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు

**జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు.పంచాయతీ అధికారులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు. 1 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త హీనతను గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. అనంతరం మాతా శిశు వైద్య ఆరోగ్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణీ సగటున రోజుకు తీసుకోవేయాల్సిన ఆహార నియమాలు తెలుపాలని అన్నారు. పిండం వృద్ధికి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు గర్భిణీలకు తెలియచేయాలని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ల ద్వారా గర్భిణుల, శిశువుల ఆరోగ్యం అలాగే బాలింతలు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన శిశు జననానికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎప్పటి కపుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మాతా, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావాళిని ఖచ్చితంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయుటకు నోడల్ అధికారులను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బంధీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై నోడల్ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపి వేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంగం మార్గదర్శకాల. మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఇల్లందు ఏరియా88 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

## ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలి: జీఎం వీసం. కృష్ణయ్య



**భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం వీసం. కృష్ణయ్య తెలిపారు. జనవరి-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 4.30 లక్షల టన్నులకు గాను 3.79 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 88 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.61 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.84 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా , ఆర్.సి. హెచ్.పి ద్వారా 1.19 ఇల్లందు ఏరియా లో మొత్తం 3.64 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. జనవరి నెలలో 42 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 30.73 లక్షల టన్నులకు గాను 36.81 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 120 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానం లో నిలిచింది. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం వీసం. కృష్ణయ్య ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

రూ.5 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. సరిగ్గా జాతరకు రెండు వారాల సమయం మాత్రమే ఉన్నా మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు ఏమాత్రం ముందుకు సాగడం లేదు. జంపన్న వాగు వద్ద సరైన నీటి వసతి, స్త్రీలు బట్టలు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయలేదు. భక్తులకు మంచినీటి, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహా జాతర సమయంలో లక్షలు వెచ్చించి రోడ్డు మరమ్మతులు నిర్వహించారు. అయితే పనులు నాణ్యతతో సాగకపోవడంతో ఇప్పుడు మళ్లీ గుంతలమయంగా మారడంతో మేడారం భక్తులకు కష్టాలు తప్పడం లేదు. ప్రతీ జాతరకు రోడ్ల కోసం కోట్లు వెచ్చించినా పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మరుగుదొడ్లకు, మంచినీటికి ఇక్కట్లు..: మేడారంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన శాశ్వత మరుగుదొడ్లు భక్తులకు అందుబాటులో ఉంచకుండా తాళాలు వేస్తున్నారు. మేడారం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో మహా జాతర సమయంలో ఆలయం చుట్టుపక్కల, జంపన్న వాగు పరిసరాల్లో శాశ్వత మరుగుదొడ్లను నిర్మించి వాటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. కానీ ప్రస్తుతం వస్తున్న భక్తులకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచకుండా పారిశుధ్య కార్మికులు తమ పనులను తప్పించుకోవడానికి తాళాలను బిగించి చేతులు దులుపుకుంటున్నారు.

# 4న గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రారంభం

**-మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి**




**మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** ఈనెల 4న గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రారంభించనున్నట్లు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని విద్యార్థి యువత ప్రారంభించి 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేయనున్నామని, ఉత్సాహవంతులైన కళాకారులు, రైటర్లు, కెమెరామెన్లు, ఆర్టిస్టులు, సింగర్ లు సంప్రదించాలన్నారు. ఈనెల 11న ఘంటసాల వర్ధంతి సందర్భంగా కళాకారులకు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఫిలిం డైరెక్టర్ ప్రొడ్యూసర్ సాదుల శ్రీనివాస్, షార్ట్ ఫిలిం డైరెక్టర్ నారమల్ల కృష్ణ, ఆర్టిస్టు తాటి శ్రీనివాస్ గౌడ్, యాక్టర్ కోటపాటి సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** నెక్కొండ మండలం గేటు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాధావత్ ప్రశాంత్ రాజేశ్వరిల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నర్సంపట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, చల్ల శ్రిపాల్ రెడ్డి, చల్ల పాపి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాధాటీ శ్రీనివాస్, మెర్గు విజయ్, బక్కి నరేష్, బంగారు మల్లేష్, జవహర్లాల్, మూడు బాలాజీ, కాడబోయిన రమేష్, మాదారపు మహేందర్,దాసరి స్వామి, తమ్మిశెట్టి సాంబయ్య, వడ్డే సురేష్, ఎర్ర విజేందర్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా భాగంగా ఈ రోజు రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డాక్టర్ బంగారి స్వామి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయలు వరకు ఖర్చు అయ్యే సంతాన సాఫల్య వైద్యానికి ఈ క్యాంపులో నమోదు చేసుకు దంపతులకు కేవలం ?.1,49,999 లకు మాత్రమే అందించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపు ఈనెల ఒకటవ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, దీనిలో నమోదు చేసుకున్న వారి నుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా %×ఎఫ్%చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన తల్లిగారైన కీ.శే.బంగారి లక్ష్మి గారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని దాంట్లో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేస్తామని అన్నారు. చిన్నతనం లోనే తండ్రిని కోల్పోయిన మా అందరినీ ఉన్నత విద్య వంతుల్ని చేయడంలో మా తల్లిగారి పాత్ర మరువలేనిది అని,మాకు మంచి విలువలతో కూడిన విద్యా బుద్ధులను నేర్పించడం ఆమె చలవే అని అన్నారు. మా జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితమన్నారు వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటి కప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, సీనియర్ ఫిజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, క్రిటికల్ కేర్ వైద్యులు డా.కృష్ణారెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అనేది ఓ జీవనశైలి వ్యాధి మాత్రమే కాదు. దీని కారణంగా ఇతర ప్రమాదకరమైన వ్యాధులు కూడా వస్తుంటాయి. గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. పురుషులతో పోలిస్తే షుగర్ కలిగిన మహిళలు నాలుగు రెట్లు గుండె జబ్బులకు లోనయ్యే అవకాశం ఉంది. ఇవే కాకుండా కిడ్నీ వ్యాధులు, ఇతర మానసిక సమస్యలు కూడా మధుమేహం ఉన్న మహిళల్లో అధికంగా ఉంటాయనేది పలు అధ్యాయనాల్లో తేలింది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు ఈ వ్యాధి పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవటం ఉత్తమం.

**కారణాలేమంటే..:** రక్తంలో షుగర్ కంట్రోల్ లేకపోవటం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్‌కు శరీరం స్పందించే తత్వం తగ్గిపోతుంది. స్త్రీలలో సెక్స్ పట్ల ఆసక్తి సన్నగిల్లుతుంది. ఇన్సులిన్ సెన్సివిటీ కూడా మహిళల్లోనే అధికంగా ఉంటుంది. శరీరంలో శక్తి సమతుల్యత, గ్లూకోజ్ మెటబోలిజం స్త్రీ, పురుషుల్లో విభిన్నంగా ఉంటుంది. అందువల్లనే చాలామంది మహిళలు రక్తంలో వచ్చే ఇబ్బందులే కాకుండా కొన్ని ప్రత్యేకమైన ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటారు. సాధారణంగా ఇలాంటి వారికి టైప్ 2 డయాబెటిస్ అధికంగా వస్తుంది. 40 ఏళ్లు పైబడిన వారు, అధిక బరువున్నవారు, కుటుంబం లో తల్లిదండ్రులు, లేదా తోబుట్టువులకు షుగర్ ఉన్న వారు, గర్భధారణ సమయంలో, అధికంగా కొలెస్ట్రాల్, పీసీఓఎస్‌తో బాధపడుతున్న వారు, శారీరకంగా చురుకైన జీవనశైలి లేని వారు ఈ వ్యాధి భారినపడుతుంటారు.

**ఇన్ఫెక్షన్ల ముప్పు:** 100 మందిలో 50 మంది మహిళలు తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకసారి వెజైనా, యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవాల్సివస్తోంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవటం, మూత్రాశయంలో మూత్రం పూర్తిగా ఖాళీ కాకపోవటం వల్ల అక్కడ బ్యాక్టీరియా అభివృద్ధి చెందే ప్రమాదం ఉంది. వెజైనా దగ్గర ఈస్ట్ ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది.

**పీసీఓడీ, పీసీఓఎస్‌తోనూ సమస్యలే:** మహిళల్లో చాలామంది పీసీఓడీ, పీసీఓఎస్ వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 40 శాతం మందికి మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బీపీ,



గుండెజబ్బులు, బ్రెయిన్ హెమరేజ్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు పీసీఓడీతో సంబంధం ఉంది. ప్రపంచంలోనూ, మనదేశంలోనూ ఈ సమస్యలు తీవ్రంగానే ఉన్నాయి. ప్రతి నలుగురిలో ఒక అమ్మాయి ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు ఉన్నాయి. తొలినాళ్లలోనే దీనిని గుర్తించటం, తినే ఆహారంలో పీచు ఎక్కువగా ఉండేలా చూసుకోవటం, యోగా, స్విమ్మింగ్ వంటివి వ్యాయామాలు చేయటం, ఒత్తిడిని తగ్గించుకోవటం, బరువు పెరగకుండా చూసుకోవటం ద్వారా ఇలాంటి సమస్యలను నివారించుకోవచ్చు.

**రాకుండా ఉండాలంటే:** %రక్తంలో చక్కెరస్థాయిలను అదుపులో ఉంచుకోవాలి.తగినంత నీటిని తాగాలి.కాటన్ లో దుస్తులు ధరించాలి. మూత్రాన్ని ఆపుకోకుండా జాగ్రత్తపడాలి.గర్భధారణ సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు గర్భధారణ కూడా కష్టమే. ఒకవేళ వచ్చినా తొలి నెలల్లోనే గర్భస్రావం కావటం, పుట్టే పిల్లల్లో లోపాలు, ప్రి-మెచ్యూర్ డెలీవరీ, శ్వాస సంబంధిత సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి సమయంలో డాక్టర్ పర్యవేక్షణలో జాగ్రత్తలు పాటించటం ముఖ్యం. సాధారణంగానే మెనోపాజ్‌లో వేడి ఆవిర్లు, మూడ్‌స్వింగ్స్, నిద్రలేమి, ఒత్తిడి, ఆందోళన వంటి ఎన్నో సమస్యలు మహిళలను వేధిస్తుంటాయి. మధుమేహం కారణంగా నెలసరి సమస్యలు, కంటిచూపు తగ్గిపోవటం, కిడ్నీ సమస్యలు వంటివి కూడా మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తాయి.

**ఇబ్బందులు ఇవీ:** మూత్ర సంబంధిత ఇబ్బందులు. రుతుక్రమం దెబ్బతినటం. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) మధుమేహం లక్షణాలు ప్రతి ముగ్గురిలో ఒకరికి మధుమేహం ఉన్నా తెలియటం లేదు. మొదట్లో పెద్దగా లక్షణాలు కనిపించకపోవటమే దీనికి కారణం. సమస్య పెరిగే కొద్దీ కొన్ని హెచ్చరికలు పొడచూపుతుంటాయి. అతిగా దాహం వేయటం. నోరు ఎండిపోవటం. విపరీతంగా ఆకలి వేయటం. మూత్రం ఎక్కువగా రావటం. అసాధారణ బరువు పెరగటం లేదా తగ్గటం. రక్తంలో గ్లూకోజు పెరిగితే తలనొప్పి, చూపు మసకబారటం, నిస్సత్తువ. తీవ్రమైతే గాయాలు, పుండ్లు త్వరగా మానకపోవటం. తరచూ మూత్రకోశ ఇన్ఫెక్షన్లు గజ్జల్లో దురద పెట్టడం. జననాంగం పొడిబారిపోవటం. లైంగిక కోరికలు తగ్గిపోవటం. ఇవి పాటించటం మేలు. వ్యాయామం చేయటం ద్వారా బరువును అదుపులో ఉంచుకోవాలి. తాజా పండ్లు, కాయగూరలు ఆహారంలో భాగం చేసుకోవాలి. విటమిన్లు, ఖనిజాలు వంటి పోషకాలుండే మొక్కల ఆధారిత ఆహారం మేలు. ఆహారం ఒకేసారి కాకుండా తక్కువమొత్తంలో ఎక్కువసార్లు తీసుకోవాలి. చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే పదార్థాలు కాకుండా సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఓట్‌మీల్, తృణధాన్యాలు తినాలి. మంచినీటిని అవసరమైనంతస్థాయిలో తీసుకోవాలి. శీతల పానీయాలను మానేయాలి. పీచు ఎక్కువగా ఉండే పండ్లు తీసుకోవాలి.

# యమునా నది చుట్టూ రాజకీయాలు



న్యూఢిల్లీ, : ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరింది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్‌ల అభ్యర్థులు, నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్తులు బరిలో నిలుస్తున్నారు. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా.. కొన్ని స్థానాల్లో స్వతంత్రులు గట్టి పోటీ ఇస్తున్నారు. ఓటర్ల మూడ్‌ను నిర్ణయించేది కావడంతో మూడు ప్రధాన పార్టీలు చివరి రౌండ్ ప్రచారాన్ని అత్యంత కీలకంగా భావిస్తున్నాయి.ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని యమునా నదిలో విషం కలుపుతున్నారని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం మొదలైంది. దీనిపై స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. హర్యానా ప్రజలు దేశభక్తులని, వారిపై ఇలాంటి ఆరోపణలు సరికాదని ప్రధాని అన్నారు. కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా.. దీనిపై వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నీరు, విషం అంశాలు కీలకంగా మారాయి.మద్యం అంశం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌ను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తొలిసారిగా ఆమ్ ఆద్మీ పార్టీని ఇరుకున పెట్టారు. పట్‌పర్‌గంజ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చౌదరి తరపున ప్రచారానికి వచ్చిన రాహుల్.. మద్యం కుంభకోణానికి మనీష్ సిసోడియా సూత్రధారి అంటూ ధ్వజమెత్తారు. అరవింద్ కేజ్రీవాల్‌ను కార్నర్ చేసిన అర్వింద్ కేజ్రివాల్.. శీష్ మహల్‌లో నివసించే వారికి ప్రజల కష్టాలు కనిపించడం లేదన్నారు. ప్రధాని మోదీ, కేజ్రీవాల్ దొందూ దొందే అన్నారు. అద్దాల మేడల్లో ఉంటున్న వారు ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వుతున్నారంటూ ఆప్ కౌంటర్ ఇచ్చింది. శీష్ మహల్ ను ప్రధాని నరేంద్ర మోదీ కూడా టార్గెట్ చేశారు. మురికివాడలను ప్యాలెస్‌లుగా మారుస్తామంటూ అధికారంలోకి వచ్చిన వారు అద్దాల ప్యాలెస్‌లో నివసిస్తున్నారంటూ అర్వింద్ కేజ్రివాల్‌ను టార్గెట్ చేశారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్న మరో కీలక అంశం ఉచిత హామీలు. ఢిల్లీ ప్రజలకు 15 హామీలను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. ఆప్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఈ హామీల గురించి చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన బడా నాయకులు కూడా హామీలను ప్రస్తావిస్తూ ఓట్లు అడుగుతున్నారు.పట్పర్‌గంజ్ ర్యాలీలో ప్రధాని మోదీ కూడా హామీల గురించి ప్రస్తావించారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేరుస్తుందని ప్రధాని చెప్పారు. బీజేపీ హామీలను మోదీ హామీలుగా పరిగణించాలని..ప్రతి పని పూర్తి అవుతుందని చెప్పారు.ఢిల్లీ ఎన్నికల చివరి రౌండ్‌లో కాంగ్రెస్ కూడా 5 హామీలతో ప్రచారం చేస్తోంది. రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2500 భృతి వంటి హామీలను కాంగ్రెస్ ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది.ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2015 నుంచి ఆప్ ఇక్కడ అధికారంలో కొనసాగుతోంది. మరోసారి అక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే కేజ్రీవాల్‌ను అక్కడ గద్దె దించి అధికార పీఠాన్ని సొంతం చేసుకోవాలని కమలనాథులు పట్టుదలగా ఉన్నారు. ఢిల్లీలో మెరుగైన ఫలితాలతో పరువు నిలుపుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తోంది.

# హిందూపురంలో క్యాంపు రాజకీయాలు

**అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** రాష్ట్రంలో హిందూపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. టిడిపి ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి అంతా ఏకపక్షమే. అందుకే మరోసారి తన మార్కును చూపించాలని ఎమ్మెల్యే బాలకృష్ణ భావిస్తున్నారు,ఏపీలో ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. క్యాంపు రాజకీయాలకు తెర లేవనుంది. మున్సిపాలిటీలతో పాటు నగరపాలక సంస్థలకు సంబంధించి చైర్మన్లు, వైస్ చైర్మన్ ల ఎంపిక జరగనున్న సంగతి తెలిసిందే. వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న పాలకవర్గాల నియామకానికి ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో చాలా మున్సిపాలిటీలకు సంబంధించి క్యాంపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. తాజాగా హిందూపురం నియోజకవర్గంలో అదే పరిస్థితి నెలకొంది. హిందూపురం మున్సిపాలిటీకి గత కొంతకాలంగా చైర్పర్సన్ లేరు. అధికారులే మున్సిపాలిటీని నడుపుతూ వచ్చారు. అయితే ఇక్కడ చైర్పర్సన్ ఎన్నికకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఇక్కడ వైసీపీకి మెజారిటీ ఉంది. ఈ ఎన్నికలకు ముందు.. తరువాత పరిణామాలు శరవేగంగా మారాయి. అందుకే ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. చైర్ పర్సన్ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది.మున్సిపల్ ఎన్నికల్లో హిందూపురం మున్సిపాలిటీని వైసీపీ గెలుచుకుంది. ఇక్కడ 38 వార్డులకు గాను 30 వార్డులను వైసిపి ఏకపక్షంగా కైవసం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ ఎనిమిది వార్డులకు పరిమితం అయ్యింది. దీంతో మున్సిపల్ పీఠం వైసిపి చేజిక్కించుకుంది. అయితే ఈ ఎన్నికల్లో బాలకృష్ణ హిందూపురం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. హ్యాట్రిక్ విజయం సాధించారు. హిందూపురం మున్సిపాలిటీ పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు బాలయ్య బాబు. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు సైతం శ్రీకారం చుట్టారు. దీంతో వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు టిడిపి వైపు చూశారు. దీంతో 12 మంది వైసీపీ కౌన్సిలర్లను తన వైపునకు లాగేస్తారు బాలయ్య. దీంతో టిడిపి బలం 20 మంది కౌన్సిలర్లకు చేరింది. మున్సిపాలిటీలో టిడిపికి లైన్ క్లియర్ అయింది.మరోవైపు అక్కడ మున్సిపల్ చైర్ పర్సన్ తనంతట తాను రాజీనామా చేయడంతో.. ఎన్నిక అనివార్యంగా మారింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు ఈసీ నిర్ణయించింది. దీంతో తెలుగుదేశం పార్టీ ముందుగానే జాగ్రత్త పడింది. 20 మంది కౌన్సిలర్లతో పటిష్టంగా కనిపిస్తున్న టిడిపి.. వారందరినీ క్యాంపునకు తరలించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 3న మున్సిపల్ కార్యాలయానికి నేరుగా చేరుకునేలా ప్రణాళిక రూపొందించింది. మొత్తానికైతే హిందూపురం మున్సిపల్ కార్యాలయం పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని తేలింది.

హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి అక్కడ గెలుస్తూనే ఉంది టిడిపి. ఈ ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ ఓడించాలని వైసీపీ చాలా విధాలుగా ప్రయత్నాలు చేసింది. సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయితే హిందూపురం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. రకరకాలుగా ప్రయోగాలు చేశారు. కానీ అవేవీ వర్కౌట్ కాలేదు. అయితే అప్పట్లో మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్ష విజయం దక్కేసరికి.. సార్వత్రిక ఎన్నికల్లో అదే రిపీట్ అవుతుందని వైసిపి భావించింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతింది. ఇప్పుడు ఏకంగా మున్సిపల్ పీఠాన్ని వదులుకునే పరిస్థితి వచ్చింది

## జనవరి 2025 ఉత్పత్తిని ప్రకటించిన

# ఆర్ఎఫ్ సిఎల్ సీజీమ్ ఉదయ్ రాజహంస



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:**రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో జనవరి – 2025 ఉత్పత్తులను యాజమాన్యం ప్రకటించింది. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించారు.. 2021 మార్చ్ 22న కర్మాగారంలో పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటెడ్ యూరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము. జనవరి 2025 లో కర్మాగారం 110604.33 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసాము. ఇందులో తెలంగాణకు 54555.30 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్ కు 30377.25 మెట్రిక్ టన్నులు, కర్ణాటక కు 8734.68 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్ర కు 2623.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 5643.72 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 8669.79 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసాము. ఈ సందర్భంగా, సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు 110604.33 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు



**నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** వృధాగా పడేస్తున్న వ్యర్థ పదార్తలను వినియోగించు కునేందుకు నిర్వహించిన మండలస్తాయి ఆన్లైన్లో జరిగిన పోటిల్లో నర్సంపేట పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు.నేషనల్ గ్రీన్ కార్ప్ తెలంగాణ వారి సౌజన్యంలో వరంగల్ జిల్లా విద్యా శాఖ, జిల్లా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపేట విద్యార్థులు రియాజ్ సుల్తానా,అఖిలేశ్వర్ , స్పందన, సిరిచందన పాల్గొని జిల్లా,మండల స్థాయి ప్రథమ బహుమతి సాధించి ప్రశంస పత్రాలాలతో పాటు, రూ. 3000 నగదు అందుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన చుట్టూ రోజువారీగా ఎన్నో పదార్థలను వాడి వృధాగా పడవే స్తున్నామని ఈ లాంటి నైపుణ్యాలను విద్యార్థులు అలవార్చుకుంటే వాటినుండే సంపద సృష్టించిన బావి జీవితాలను కాపాడడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. మన నిత్య జీవితాల్లో ఎదురయ్యేసమస్యలను పరిష్కరించుటకు భౌతిక శాస్రం ఎంతో అవసరం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. అరుణ కుమారి,బి.రాజేష్, యస్.వాణి, యన్. రవీందర్ రెడ్డి, పి.రాధిక, ఎ. రవి, యస్. మల్లయ్య, యల్. భాస్కర్, యం. రమేష్, ఎ.సుజాత, బి.నిర్మల, కె.పద్మ, ఎ.దివ్య పాల్గొన్నారు.



విశాఖ వేదికగా జరిగిన పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు పెట్టుబడులు పెట్టేందుకు 1/70 చట్టం ఆటంకంగా ఉందని, గిరిజన చట్టాలను సడలించాలని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పడం ఆదివాసులకు హాని తలపెట్టడమే! గిరిజన చట్టాలు సక్రమంగా అమలు జరగకపోవడం వల్ల ఇప్పటికే ఏజెన్సీలో గిరిజనేతరుల ఆక్రమణల జోరు ఎక్కువైంది. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతంలోని గణనీయమైన భాగం 5వ షెడ్యూలు కిందకు వస్తుంది. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌ను ఉల్లంఘించే అధికారం ప్రభుత్వానికి కూడా లేదు. ప్రఖ్యాత సమతా కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం ఏనాడో ఈ విషయం తేల్చి చెప్పింది. ఇప్పటికే టూరిజం అభివృద్ధి పేరుతో షెడ్యూల్డ్ ప్రాంతంలో పలు ఉల్లంఘనలు జరుగుతున్నాయి. బినామీ పేర్లతో గిరిజన భూముల్లో హెటళ్లు, రిసార్టులు పెట్టి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు. ఇప్పుడు 1/70ని సవరిస్తే గిరిజనులకు ఉన్న భూమి దక్కకుండా పోవడం ఖాయం. అడవుల్లో లభించే సహజ వనరులను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎప్పటి నుండో పలు పథకాలు వేస్తోంది. అటవీ సంరక్షణ చట్టాన్ని సవరించింది. అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు మోడీ సర్కారు ప్రయత్నాలకు వంత పాడడమే! భూ బదలాయింపు నియంత్రణ (ఎల్‌టిఆర్) చట్టం 1960 దశకంలో పెద్దఎత్తున సాగిన ఆదివాసీ పోరాటాల ద్వారా సంపాదించుకున్నదే తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో వచ్చింది కాదు. ఈ చట్టం మూలంగానే గిరిజనులకు ఎంతోకొంత భూమిపై అధికారం వచ్చింది. అలాగే యుపిఎ-1 ప్రభుత్వంపై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెచ్చి అటవీ హక్కుల చట్టాన్ని తీసుకువచ్చాయి. అటవీ భూమిపై గిరిజనులకు హక్కులను ఈ చట్టం మరింత బలోపేతం చేయగా మోడీ ప్రభుత్వం దానినీ నిర్వీర్యపరచి గిరిజనుల నుండి భూములను బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నిస్తోంది. పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరాలను ఏజెన్సీ ప్రాంతంలో అదానీ కంపెనీల పరం చేయడాన్ని ఆదివాసీలు అభివృద్ధి చెందుతుంది. వాటన్నిటికీ ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలే తప్ప, గిరిజన ప్రాంత భూముల్లోకి అభివృద్ధి పేరిట కార్పొరేట్ శక్తులకు, వ్యాపారవేత్తలకు అవకాశం ఇవ్వరాదు. గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న ఎల్‌టిఆర్ చట్టానికి సవరణలు చేస్తే ఆదివాసీ సహజ వనరులను, ఖనిజాలను, అడవులను సంపన్నులు స్వాధీనం చేసుకుని వ్యాపారం సాగిస్తారు. ఆదివాసీ జీవనోపాధి, సంస్కృతి ధ్వంసమవుతాయి. బాక్సైట్ తవ్వకాలకు అడ్డుగా ఉందని 1/70 చట్టానికి సవరణలు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి టిడిపి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసి..ఇక్కడి గిరిజన సలహా మండలిలో తీర్మానం చేయించింది. రాష్ట్ర శాసనసభకు చట్ట సవరణ అధికారం లేనందున ఆనాటి రాష్ట్రపతి ఆమోదం సంపాదించడానికి సకల యత్నాలూ చేసింది.

అయితే వివిధ ఆదివాసీ సంఘాలు, సిపిఎం ఇతర వామపక్షాలు సాగించిన బలమైన బాక్సైట్ వ్యతిరేక ఉద్యమంతో అవి సాగలేదు. ఇప్పుడు మరలా టిడిపి కూటమి ప్రభుత్వం విజన్ 2047 వంటి విధానాలతో అలాంటి ప్రయత్నాలు మొదలుపెట్టిందని ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యంగా చట్ట సవరణ మూలంగా తీవ్రంగా నష్టపోయే ఆదివాసీ ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసీలు 1/70ని సవరిస్తే మరింత వెనుకబడిపోతారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఇలాంటి ఆలోచనలు విరమించుకొని గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించాడు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్స్ , క్లస్టర్ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, యూత్ కమిటీ బాధ్యులు, పట్టణ కమిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రగ్బి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ రగ్బీ పోటీలకు యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల1 నుండి 3 వ తేదీన మంచిర్యాల జిల్లా నస్పూర్ కె.జి.ఏ. డిఫెన్స్ అకాడమీ మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ రగ్బీ పోటీలకు యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు బి.సాయి అక్షయ్, కె శ్రవణ్,ఎం. హర్షవర్ధన్ లు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులని అభినందించారు..

## కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలి..

## కవ్వంపల్లి సత్యనారాయణ...

**జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** శనివారం జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్,లు డిసిసి అధ్యక్షులు మాన కొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ను మర్యాద పూర్వకముగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రములో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైస మహేందర్, పాతకాల అనిల్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పంజాల అజయ్,లు పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలని అందరూ మమేకమై ఏకతాటి మీదికి వచ్చి విజయాలను సాధించాలని సూచించారు...

# 90 గజాల స్థలం రూ.35 వేలు

## కొత్త రకం మోసానికి దారులు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** హైదరాబాద్‌లో భూముల ధరలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చదరపు గజం లక్షపైనే ఉంటుంది. మెయిన్ సిటీలో అయితే గజం 3-4 లక్షలకు పైగా ఉంటే.. నగర శివారు ప్రాంతాల్లోనూ గజం 50 వరకు ఉంటుంది. అలాంటింది హైదరాబాద్ నగరంలో తక్కువ ధరకే ప్లాట్లు. అది కూడా 90 గజాల స్థలం రూ.35 వేలు మాత్రమే. ఈ మాటలకు ఆకర్షితులైన చాలా వేల మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. తక్కువ ధరకే ప్లాట్లు వస్తుండటంతో ఎగబడి కొన్నారు. తీరా అసలు విషయం తెలిసి ఖంగుతున్నారు. హైదరాబాద్- విజయవాడ హైవే మార్గంలోని ఆటోనగర్ హయత్ నగర్ మధ్య హరిణ వనస్థలి పార్కు ఉంది. కొన్ని వందల ఎకరాల్లో ఆ పార్కు విస్తరించి ఉంది. సమీప ప్రాంతంలో గజం రూ. 50 వేల నుంచి లక్ష వరకు పలుకుతోంది. ఆ పార్కుపై కన్నేసిన కొందరు కేటుగాళ్లు కబ్జా చేశారు. దాదాపు 582 ఎకరాల పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి అమాయకులకు విక్రయించారు. హరిణ వనస్థలి పార్కున్న భూమి మె?త్తం ప్రైవేటు పట్టాభూమి అంటూ తప్పుడు పత్రాలు సృష్టించారు. 1336 ఫసలీ రికార్డుల ప్రకారం హైదరాబాద్ నగరానికి చెందిన హనీఫాబీ అనే మహిళను ఆ భూములకు కస్టోడియన్‌గా నమ్మించారు. ఈ భూముల్లో కొన్నింటిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుకు లీజుకు ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఫారెస్ట్ అధికారులు ఆ భూములు వెనక్కి ఇవ్వకుండా వారే కబ్జా చేశారంటూ నమ్మించారు. ఈపత్రాలను చాలా మంది అమాయకులకు చూపించి విక్రయించారు.హరిణ వనస్థలి పార్కులోనూ, పార్కు వెలుపల స్థలమంతా తమదేనంటూ మోసాలకు పాల్పడుతున్నారు. 90 గజాల స్థలం రూ.35 వేలకు విక్రయిస్తుండటంతో.. తక్కువ ధరకే ఖరీదైన ప్రాంతంలో స్థలం వస్తుందంటూ వేలమంది ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ రెండు, మూడేళ్ల కాలంలోనే సుమారు 50 వేల ప్లాట్లు విక్రయించినట్లు తెలిసింది. ఈ మేరకు రంగంలోకి దిగిన అధికారులు నిందితులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అడ్వొకేట్ జిలానీ, యూసఫ్‌ఖాన్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా, ప్లా?ట్లు కొనుగోలు చేసిన ప్రజలు లబోదిబోమంటున్నారు. తక్కువ ధరకే వస్తున్నాయని కదా అని రెండు, మూడు ప్లా?ట్లు కొన్నామని.. ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని వాపోతున్నారు. అయితే మరీ ఇంత అమాయకత్వం, అత్యాశ పనికిరాదని.. లక్షలు విలువ చేసే స్థలాన్ని రూ.35 వేలకు విక్రయిస్తే ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నిస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది

**నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాంకుడోత్ సరిత రవి కూతురు బిందు కిషోర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పీ ఏ సి ఎస్ చైర్మన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రక్తదానం అభినందనీయం



**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీ యమైన విషయని రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి 20 యూనిట్ల రక్తం అందించ డం ద్వారా ఎంతోమంది జీవాలు కాపాడటానికి తోడ్పడినందుకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంచాల వరప్రసాద్, వైబ్రంట్ సొసైటీ నుండి పాంపాటి శ్రీకాంత్, ఆర్య వైశ్య సంఘ సభ్యులు పాల్గొని రక్తదానం చేయడం సమాజ సేవలో మరో గొప్ప ముందడుగు వేయాలని కోరారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా జరుగాలని ఆకాంక్షిస్తూ, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త సీఎస్ ఎవరు...

## ప్రస్తుత సీఎస్ లో కనిపించని సీరియస్ నెస్

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** పరిపాలనా పెద్దగా ఉన్న చీఫ్ సెక్రెటరీ సీరియస్‌గా ఉంటే కార్యదర్శి మొదలు కలెక్టర్ వరకు చిత్తశుద్ధితో పనిచేసేవారని, కానీ ఏడాది కాలంగా శాంతికుమారి పనితీరును పరిశీలిస్తే అలాంటి అభిప్రాయం కలగడం లేదన్నది ఆ చర్చల్లోని కీలకమైన అంశం. సీఎం ఆలోచనలకు, వేగానికి తగ్గట్టుగా పాలనా యంత్రాంగాన్ని నడిపించడంలో చీఫ్ సెక్రెటరీ తనదైన ముద్ర వేసుకోలేకపోయారన్న టాక్ గట్టిగానే వినిపిస్తోంది. ఐఏఎస్ ఆఫీసర్లలోనూ సీరియస్‌నెస్ లేకపోవడంతోనే ప్రభుత్వం విమర్శ లపాలు కావడానికి మెయిన్ రీజన్‌గా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం మారినప్పుడు.. సహజంగానే చీఫ్ సెక్రెటరీని మార్చే సంప్రదాయం ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఆమెపై ఎంతో నమ్మకంతో అదే బాధ్యతల్లో కొనసాగించారని, చివరకు ఆర్థిక ఇబ్బందుల మధ్యే స్కీంల లబ్ధిని ప్రజలకు అందిస్తున్నా.. విమర్శలు రావడం సెక్రెటేరియట్‌లోని ఉన్నతధికారుల్లో చర్చకు దారి తీసింది.ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేయాల్సిన అధికార యంత్రాంగాన్ని నడిపించాల్సిన సీఎస్ విమర్శలకు తావులేని తీరులో వ్యవహరించాల్సి ఉంటుందని, కానీ ముఖ్యమంత్రి, క్యాబినెట్ స్థాయిలో తీసుకునే నిర్ణయాల అమలులోనూ లోపాలు జరగడాన్ని ఎత్తిచూపుతున్నారు. పాలనా వ్యవస్థలో అలసత్వం, నిర్లక్ష్యం పేరుకుపోయిందన్న చర్చ నడుస్తోంది. అధికార యంత్రాంగానికి అధిపతిగా ఉండే సీఎస్ మొదలు వివిధ శాఖల్లోని కార్యదర్శులు, కలెక్టర్ స్థాయి వరకు విధుల పట్ల సీరియస్‌గా లేరేనే విమర్శలు వస్తున్నాయి.చీఫ్ సెక్రటరీ ఎవరినీ కలవరు.. చొరవ తీసుకొని కలవడానికి వచ్చిన కార్యదర్శులు, శాఖాధిపతులకు టైం ఇవ్వరు అనే విమర్శలు సచివాలయంలో బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఓ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఓ రోజు అదనంగా ఉంటే ఎవరికి చెప్పావు.. ఎందుకున్నావ్ అంటూ చీఫ్ సెక్రటరీ మందలించిన విషయం పలువురు ఐఏఎస్‌ల మధ్య చర్చకు దారితీసింది. సీఎం సూచనలతోనే ఢిల్లీలో ఉన్నా అంటూ ఆయన బదులివ్వడంతో నొచ్చుకున్నారని కూడా వారి మధ్య గుసగుసలకు కారణమైంది. గతంలో రుణమాఫీ విషయంలో, తాజాగా గ్రామసభల్లో రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వరకు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆయా శాఖల అధికారులను, కలెక్టర్లను గైడ్ చేసి పనిచేయించుకోవడంలో ఆమె పనితీరుపై పలువురు అధికారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి.కొన్ని శాఖల్లో అధికారులు మంత్రులకు కూడా వివరాలను ఇవ్వడంలేదనే విమర్శలు ఉన్నాయి. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఒక మంత్రి ఇటీవల ఈ శాఖ నుంచి తప్పుకోవడమే బెటర్ అనే అభిప్రాయానికి వచ్చారట. అడిగిన సమాచారాన్ని తన శాఖ అధికారులు ఇవ్వడమేలేదని ఓ మహిళా మంత్రి ఇటీవల వాపోయారట. చీఫ్ సెక్రెటరీ దృష్టికి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ద్వారా, సీఎంఓ అధికారుల ద్వారా తీసుకెళ్ళినా ఫలితం లేదని సైలెంట్ అయిపోయారన్న చర్చ జరిగింది.ప్రభుత్వ ఉద్దేశాలకు, లక్ష్యానికి అనుగుణంగా అధికారులను నడిపించాల్సిన సీఎస్.. సీఎం ఆదేశాలను నిరంతరం ఫాలో అప్ చేయడంలో పలువురు ఐఏఎస్‌లు ఆమెను వేలెత్తి చూపుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వివిధ శాఖల కార్యదర్శులకు చీఫ్ సెక్రెటరీకి మధ్య గ్యాప్ ఉన్నట్లు.. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఆ శాఖలతో ఫాలో అప్ సమీక్షలు మొక్కుబడిగా జరుగుతున్నాయినేది మరో ఆరోపణ.ఇందుకు కొన్ని ఉదాహరణలనూ సెక్రెటేరియట్‌లోని ఆఫీసర్లు, కింద శ్రేణిలో ఉన్న సిబ్బంది ప్రస్తావించినట్లు తెలుస్తోంది. సంక్షేమ హాస్టళ్లను బ్యూరోక్రాట్లు సందర్శించాలని, రాత్రి నిద్ర చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపాలని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినా అమల్లోకి రాలేదనేది ప్రధానంగా చర్చ నడుస్తోంది. ఒకరిద్దరు కలెక్టర్లు తప్ప సీఎం ఆదేశాలను పట్టించుకున్న అధికారులే లేరట. ఒకటికి రెండు సార్లు సీఎం స్వయంగా బ్యూరోక్రాట్లకు గుర్తు చేయాల్సి వచ్చిందని తెలుస్తోంది.ఆ తర్వాత ఫలితం అంతంత మాత్రమే. ప్రభుత్వాన్ని విమర్శించడానికి ప్రతిపక్షాలకు ఇది ప్రచారాస్త్రంగా మారినట్లు సమాచారం. ఉన్నత స్థాయి సమీక్షల్లో, జిల్లా సదస్సుల్లో, కలెక్టర్ల సమావేశాల్లో ముఖ్యమంత్రి చెప్పినా దాన్ని అమలు చేయించడంలో సీఎస్ సీరియస్‌గా ఉంటేపరిస్థితి ఈ స్థాయికిచేరుకునేది కాదన్నది వారి అభిప్రాయం. సీఎస్‌కు, సెక్రెటరీలకు మధ్య చోటుచేసుకున్న సమన్వయలేమి చివరకు కలెక్టర్‌కు, సచివాలయానికి మధ్య కూడా కొనసాగుతున్నదనే ఆరోపణలూ వస్తున్నాయి. కేంద్ర మంత్రి ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఓ కలెక్టర్ వ్యవహరించిన తీరుపై రాష్ట్ర మంత్రి మందలించటం వైరల్ అయింది గానీ.. అక్కడ జరిగిన లోపాలు, నిర్లక్ష్యంపై సీఎస్ తీసుకున్న క్రమశిక్షణా చర్యలేవన్న అంశాన్ని పలువురు బ్యూరోక్రాట్లు ప్రస్తావించారు.చాలా డిపార్టుమెంట్లలో ఇదే తరహా నిస్తేజం, స్తబ్ధత నెలకొన్నదని, చీఫ్ సెక్రెటరీ సీరియస్‌గా ఉంటే క్షేత్రస్థాయిలో పనులు లోపాల్లేకుండా సజావుగా జరిగేవని, గ్రామసభల్లో పొరపాట్లకు ఆస్కారం ఉండేది కాదని, ఇది లోపించడంతోనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికి చాన్స్ ఇచ్చినట్లయిందన్నది వారి భావన. ఇప్పుడు సీఎస్ పనితీరుపై ఇటు అధికారులు, ప్రజల్లోనూ చర్చలు జరుగుతున్నాయి

రేసులోముగ్గురు : తెలంగాణకు కొత్త సీఎస్ ఎవరు అనేదానిపై ఇప్పుడు ఐఏఎస్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి పదవికాలం 2025 ఏప్రిల్ 7వ తేదీతో ముగియనుంది. దీంతో తదుపరి సీఎస్ ఎవరనే చర్చ మొదలైంది. ఇప్పటికే పలువురు సీనియర్ ఐఏఎస్?లు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. రేసులో జయేశ్ రంజన్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, శశాంక్ గోయల్ తదితరులు ముందు వరుసలో ఉన్నారు. మరి వీరిలో ప్రభుత్వం ఎవరివైపు మొగ్గు చూపుతుంది అన్నది చూడాలి. 1989 బ్యాచ్‌కు చెందిన శాంతికుమారి బీఆర్ఎస్ హయాంలోనే సీఎస్గా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా ఆమె రికార్డు సృష్టించారు. 2023 జనవరి 11న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఈమె 2025 ఏప్రిల్ వరకు పదవిలో కొనసాగనున్నారు. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎస్ ను మార్చుతారన్న చర్చ నడించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండా శాంతి కుమారినే ఆ పదవిలో కొనసాగించింది. ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ 1992 బ్యాచ్ కు చెందినవారు. ప్రస్తుతం ఈయన ఐటీ, ఇండస్ట్రీస్ స్పెషల్ సీఎస్గా కొనసాగుతున్నారు. ఆయనకు ఇంకా రెండున్నరేండ్ల సర్వీస్ ఉంది. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి వికాస్ రాజ్ కు ఇంకా మూడేళ్ల సర్వీస్ ఉంది. ప్రస్తుతం ఈయన ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో ఈయన సీఈవోగా కూడా పనిచేసిన అనుభవం ఉంది. ఇటీవల సీఎస్ శాంతి కుమారి సెలవుపై వెళితే.. వికాస్ రాజ్కే తాత్కాలిక బాధ్యతలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 1990 బ్యాచ్కు చెందిన సీనియర్ ఐఏఎస్ శశాంక్ గోయల్ కూడా సీఎస్ రేసులో ఉన్నారు. ఇప్పుడున్న ఐఏఎస్లో అందరి కంటే ఆయనే సీనియర్. ప్రస్తుతం ఎంసీహెచ్ఆర్డీ డీజీగా పనిచేస్తున్నారు. ఈయన రిటైర్ కావడానికి ఇంకా ఏడాదిన్నర టైమ్ మాత్రమే ఉంది. 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు ఈ ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ స్పెషల్ సీఎస్గా ఈయన కొనసాగుతున్నారు.

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** అసెంబ్లీ లేదా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతూ ఉంటే ఆ పార్టీలకు చెందిన ఎంపీలందరికీ అధ్యక్షుడు దిశానిర్దేశం చేయడం సాధారణ ప్రక్రియ. రాష్ట్రం కోసం అనుసరించాల్సిన వ్యూహాలను అధినేత ఎంపీలకు సూచించి పంపిస్తారు. గతంలో ముగ్గురు ఎంపీలే ఉన్నప్పటికీ చంద్రబాబు ప్రతి పార్లమెంట్ సమావేశానికి ముందు పార్లమెంటరీ పార్టీ సమా వేశం నిర్వహించేవారు. రెండు రోజుల కిందట కూడా ఎంపీలతో సమావేశం అయ్యారు. వారు పార్లమెంట్ లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. అయితే వైసీపీ ఎంపీలకు మాత్రం కనీసం సూచనలు సలహాలు ఇచ్చేవారు లేకుండా పోయారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం కోర్టు అనుమతితో లండన్ పర్యటనకు వెళ్లారు. నెలాఖరు వరకు కోర్టు పర్మిషన్ ఇచ్చింది. 31వ తేదీన ఆయన ఇండియాకు రానున్నారు. ఆ రోజున పాస్ పోర్టు కోర్టులో సరెండర్ చేయాల్సింది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ రావొచ్చు. అయితే ప్రవేశపెట్టబోతోంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు జేపీ నుంచి స్పీకర్ కు చేరింది. ఆ బిల్లుపై ఓటింగ్ జరగాల్సి ఉంది. అలాగే మరికొన్ని కీలక బిల్లులు రానున్నాయి. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు పార్లమెంట్ ముందుకు వస్తే.. రాజ్యసభలో వైసీపీ మద్దతు బీజేపీకి అవసరం అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ బీజేపీపై ఒత్తిడి పెంచేందుకు అవసరమైన వ్యూహాలను అమలు చేయవచ్చు. కానీ పార్లమెంట్ కు హాజరవడం తప్ప లోపల ఏమి మాట్లాడాలో కూడా సరైన దిశానిర్దేశం లేక.. ఎంపీలు కిందా మీదా పడే అవకాశం ఉంది. కూటమిలో టీడీపీ, జనసేన పార్టీ ఉన్నప్పటికీ.. ఆ కూటమికి వైసీపీ మద్దతు ప్రకటించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీని వ్యతిరేకించే పరిస్థితి లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు. అంతర్గతం గా అయినా జాతీయ పార్టీల జోలికి వెళ్లవద్దని ఎవరిపైనా విమర్శలు చేయవద్దన్న సంకేతాలు ఎంపీలకు వెళ్లినట్లుగా చెబుతున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు కానీ..ఇతర జాతీయ అంశాలపై స్పందించే అవకాశాలు ఉండకపోవచ్చని అంటున్నారు.

ఉన్నాయి. 1.గత కొన్నేళ్లుగా గ్రామాల్లో పలు చోట్ల రోడ్డు విస్తరణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. గత ఏడాది భారీ వర్షాలకు పలు జిల్లాల్లో రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో 12 వేల కిలోమీటర్ల మేర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని గతంలో రోడ్లపై నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

2.ప్రధానంగా గ్రామీణ రోడ్లకు మహర్దశ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. అందులో భాగంగా జిల్లాల్లో అభివృద్ధి చేయాల్సిన రోడ్లు, చేపట్టాల్సిన విస్తరణ పనులు, కొత్త వంతెనలు, కల్వర్టుల నిర్మాణంపై అధికారులు రెండు నెలలుగా కసరత్తు చేశారు.

3.ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. వివిధ రూపాల్లో ప్రభుత్వం నిధులు సేకరించింది. త్వరలోనే రోడ్ల అభివృద్ధికి కావాల్సిన నిధులను విడుదల చేయనుంది.

4.గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన భారీ వర్షాలకు పెద్దఎత్తున రోడ్లు ధ్వంసమయ్యాయి. వంతెనలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.15 కోట్లు మంజూరు చేశారు. వీటితో ప్యాచ్‌వర్క్‌లు చేశారు.

5.వర్షాలకు పాడైన 1,600 కిలో మీటర్ల రాష్ట్ర రోడ్లు, ప్రధాన జిల్లా రోడ్లు, 800 కిలోమీటర్ల మేర ఇతర రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.

6.తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల పరిధిలోని రోడ్ల అభివృద్ధి, వంతెనల నిర్మాణానికి ఒక్కొక్కరు రూ.50 కోట్లతో ప్రతిపాదనలను పంపించారు.

7.కేంద్రం అందించే సీఆర్ఐఎఫ్ ఫండ్‌ను రోడ్ల అభివృద్ధికి ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయి.

8.ఆర్ అండ్ బీకి చెందిన ప్రధాన ఎన్‌హెచ్, రాష్ట్ర రోడ్లను.. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ సంస్థకు టెండర్లు పిలవడంపై అధికారులు దృష్టి సారించారు. 9.అతి త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి.. రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. దీంతో చాలా గ్రామాల రూపురేఖలు మారిపోనున్నాయి.

# అమెరికాలో అక్రమ వలసదారులకు ఇక నరకమే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01,:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. అధికారం చేపట్టిన మరుసి రోజు నుంచే అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే 7,300 మందిని వెనక్కి పంపించారు. అక్రమ వలసదారులను గ్రహాంతర వాసులతో పోస్తున్నారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇక అక్రమ వలసదారులు నరకం చూడనున్నారు.అమెరికాలోని అక్రమ వసదారులను గుర్తించి వారం రోజులుగా స్వదేశాలకు పంపిస్తున్న అధ్యక్షుడు ట్రంప్.. ఇప్పుడ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్రమ వసలదారులను వెనక్కు పంపించే ప్రసిక్తి లేదని స్పష్టం చేశారు. అక్రమ వలసదారులను ఫెడరల్ అధికారులు అదుపులోకి తీసుకుని తరలించేందుకు అవసరమైన లేకెన్ రిలే చట్టానికి అక్కడి చట్ట సభలు ఆమోదించాయి. ఆ ఫైల్‌పై ట్రంప్ తలి సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా పౌరులకు ముప్పు కలిగించే క్రిమిల్స్‌ను విడిచిపెట్టమని స్పష్టం చేశారు. కొందరిని దేవం నుంచి పంపిస్తాం. అయితే కొందరు అత్యంత క్రూరులు ఉన్నారు. వారిని స్వదేశానికి పంపించే ప్రసక్తి లేదు. వాళ్లను నరకంలాంటి గ్వాంటనామో జైలుకు తరలిస్తాం. సుమారు 30 వేల మంది కోసం అక్కడ బెడ్లు సిద్ధం చేయించే ఆదేశాలు త్వరలో జారీ చేస్తామని స్పష్టం చేశారు.క్యూబాలోని గ్వాంటనామో బేలో ఈ జైలు ఉంది. నావల్ స్టేషన్ గ్వాంటనామో బే పరిధిలో ఉంది. అమెరికా మిలటరీ ప్రిజన్. భూమ్మీద నరకంగా ఈ జైలును అభివర్ణిస్తారు. ఉగ్రవాదుల బంధీఖానాగా దీనికి పేరుంది. సెప్టెంబర్ 11 దాడుల తర్వాత 2012లో అప్పటి అధ్యక్షుడు బుష్ ఈ జైనులు ప్రారంభించారు. 9/11 దాడుల్లో పాల్గొన్నవాళ్లను అమెరికా ఇక్కడే నిర్బంధించింది. ఇక్కడి ఖైదీలను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తుంటారు. 2025, జనవరి నాటికి ఈ జైలులో 48 దేశాలకు చెందిన 780 మందిని బందీలుగా ఉంచారు. అయితే 756 మందిని వెనక్కి పంపించారు. కస్టడీలో 9 మంది చనిపోయారు. ఇంకా కేవలం 15 మంది మాత్రమే ప్రస్తుతం ఇక్కడ ఉన్నారు.ఈ జైలును 2002 నుంచి దశలవారీగా నిర్మించబడిన గ్వాంటనామో బే నిర్బంధ శిబిరం (తరచుగా గిట్మో అని పిలుస్తారు, ఇది నావికా స్థావరానికి కూడా ఒక పేరు) ముస్లిం మిలిటెంట్లను ఉంచడానికి ఉపయోగించబడింది. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్ మరియు ఇతర ప్రాంతాలలో అమెరికా దళాలకు పట్టుబడిన తీవ్రవాదులను ఇందులోనే ఉంచారు. ఆఫ్ఘనిస్తాన్ (1996?2001)ను పాలించిన ఇస్లామిక్ ఛాందసవాద వర్గమైన తాలిబాన్ కోసం పోరాడేవారు, అల్? ఖైదా నాయకుడు ఒసామా బిన్ లాడెన్, అతని అనుచరులు. చివరికి అనేక దేశాలకు చెందిన వందలాది మంది ఖైదీలు ఎటువంటి అభియోగాలు లేకుండా, వారి నిర్బంధాలను సవాలు చేసే చట్టపరమైన మార్గాలు లేకుండా శిబిరంలో ఉంచబడ్డారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా సతీష్

**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:**ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల అధ్యక్షునిగా దాసరి సతీష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ తెలిపారు. ఈమేరకు సతీష్ కు శనివారం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్ పి జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచందర్, పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్ పాల్గొని సతీష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 7 న హైదారాబాద్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లక్ష డప్పులు, వేల గొంతుల పాటలతో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని సతీష్ కోరారు.

# ఆ పథకాలకు మళ్లీ బ్రేక్..?

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** తెలంగాణలో అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా.. చాలా హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. దీంతో విపక్షాలనుంచి ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు ప్రజల్లో కూడా ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోంది. దీనిని పసిగట్టిన రేవంత్ సర్కార్ కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభించింది. జనవరి 26న వీటిని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఇందులో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాలు ఉన్నాయి. అయితే ప్రారంభించిన నాలుగు రోజులకే వీటికి బ్రేక్ పడింది. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీస్థానాలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో నిబంధనల ప్రకారం పథకాలను నిలిపివేయాల్సి ఉంటందని ఎన్నికలక కమిషన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని తేలిసే తూతూ మంత్రంగా పథకాలను ప్రారంభించినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కోడ్ వంకటో ఇప్పుడు వాటిని పక్కన పెట్టిందని ప్రచారం జరుగుతోంది. ఏడాదంతా వరుసగా ఎన్నికలు ఉండడంతో పథకాలు అమలు ఇప్పట్లో అమలయ్యే అవకాశం లేదన్న చర్చ కూడా జరుగుతోంది.ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రైతులకు యాసంగి పంటలకు అందిస్తామన్న పెట్టుబడి సాయం రైతుభరోసా డబ్బులు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇప్పటికే వరినాట్లు పూర్తయ్యాయి. అయినా పెట్టుబడి అందలేదు. గత యాసంగి, వానాకాలం పాత పద్ధతిలోనే రైతుబంధు అందించింది. ఈ యాసంగి నుంచి రూ.6 వేల చొప్పును పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించింది. కానీ, ఇప్పుడు ఎన్నికల కోడ్‌రావడంతో రైతు భరోసాను కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పథకం ప్రారంభించిన మూడు రోజులు గడిచినా.. కొంత మంది ఖాతాల్లోనే డబ్బులు జమయ్యాయి.పేదల సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలిపింది. ఎన్నికల సమయంలోనే హామీ ఇచ్చింది. అయితే 14 నెలలుగా పథకం అమలు కాలేదు. దీంతో పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. సర్వేలు, గ్రామసభలు నిర్వహించి ఎట్టకేలకు జనవరి 26న పథకం ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పుడు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిధులు విడుదల ఏయలేని పరిస్థితి. దీంతో ఇదిరమ్మ ఇళ్లకు మరోసారి బ్రేక్ పడింది. ఈ ఏడాది కూడా మోక్షం కలుగకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ పరిస్థితి కూడా ఇంతే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆగిపోయిన పథకాలు ఈఏడాదిలో తిరిగి ప్రారంభించే పరిస్థితి లేదు. ప్రస్తుతం అమలులోకి వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మార్చి మొదటి వారంలో ముగుస్తుంది. ఆ తర్వాత మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో ఏడాదంతా కోడ్‌తోనే గడిచిపోయే అవకాశం ఉంది. దీంతో ఈ ఏడాది కొత్త పథకాలు అమలయ్యే అవకాశం కనిపించడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతికి కొత్త పథకాలు ప్రారంభిస్తుందని మొదట ప్రకటించింది. తర్వాత దానిని జనవరి 26కు వాయిదా వేసింది. దీంతో ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే ఇలా చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంక్రాంతికి ప్రారంభించి ఉంటే ఇప్పటికే రైతుభరోసా నిధులు అయినా రైతులకు సమయానికి అందేవని రైతులు అంటున్నారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ ముగియడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికి పంట కాలం పూర్తి కావస్తుంది. అదునుకు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఉన్న పథకాల అమలే భారంగా మారిన నేపథ్యంలో కొత్త పథకాల అమలు సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే రేవంత్ సర్కార్ మొక్కుబడిగా ప్రారంభించి ఎన్నికల కోడ్ సాకుతో నిలిపివేసిందన్న ప్రచారం జరుగుతోంది.

# అన్నీ దేశాల్లోను అక్రమ వలసలే

అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. దేశంలో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందుతున్న తమ పౌరులను వెనక్కు పిలిపించుకునేందుకు ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలి’ అంటూ శ్వేతసౌధం తాజాగా చేసిన ప్రకటన ఆహ్వానించదగినదే. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే వలసలపై కొరడా ఝుళిపిస్తామని చేసిన ప్రకటనను నాలుగు రోజుల్లోనే అమల్లో పెట్టేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో అక్రమ వలసదారుల్ని అరెస్టులు చేయడం ప్రారంభించారు. వీరిని ప్రత్యేక ఆర్మీ విమానంలో గుర్తుతెలియని ప్రాంతానికి తరలించారు. . దీంతో మిగిలిన వారికి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వలసదారులపై ట్రంప్ సర్కార్ ఇవాళ కఠిన చర్యలు ప్రారంభించింది. ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజుల తర్వాత భారీ ఆపరేషన్ చేపట్టిన అధికారులు.. వందలాది మంది అక్రమ వలసదారులు అరెస్టు చేశారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ దీనిపై స్పందించారు.అమెరికా అధికారులు 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేశారని, సైనిక విమానాన్ని ఉపయోగించి వందల మందిని దేశం నుంచి తరలించినట్లు ప్రకటించారు. అనుమానిత ఉగ్రవాది, ట్రెన్ డి అరగువా ముఠాలోని నలుగురు సభ్యులు, మైనర్లపై లైంగిక నేరాలకు పాల్పడిన అనేక మంది అక్రమార్కులతో సహా 538 మంది అక్రమ వలస నేరస్థులను ఇవాళ అమెరికా ప్రభుత్వం అరెస్టు చేసినట్లు ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు.అమెరికా చరిత్రలోనే అతిపెద్ద వలసల బహిష్కరణ ఆపరేషన్ జోరుగా సాగుతోందని ఆమె తెలిపారు.తమ దేశం సరిహద్దులను రక్షించడానికి ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వైట్ హౌస్ ప్రివ్యూ విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అరెస్టు చేసిన కొంతమంది వ్యక్తుల పేర్లు , వారు చేసిన నేరాలను విడుదల చేశారు..ఏ దేశానికైనా అక్రమ వలసదారులు గుదిబండలా మారతారనేది నిర్వివాదాంశం. అయితే వారిని వెనక్కు పంపేందుకు విధివిధానాలంటూ ఉండాలి. లేనిపక్షంలో విమర్శలకూ, వివాదాలకూ దారితీస్తుంది. ఇప్పుడు అగ్రరాజ్యం విషయంలో జరుగుతున్నదదే. ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామిక దేశంగా చెప్పుకునే అమెరికా అక్రమ వలసదారుల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని గమనించి, ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు. లేడికి లేచిందే పరుగన్నట్లు డొనాల్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి వారం రోజులైందో లేదో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపడం మొదలుపెట్టారు. తమ దేశంలో తిష్ఠ వేసుకుకూర్చున్న వేలాదిమంది విదేశీయుల్ని ఉన్నపళంగా, కట్టుబట్టలతో వెనక్కు పంపుతున్నారు.తాను అధికారంలోకి వస్తే అక్రమ వలసదారుల్ని వెనక్కి పంపుతానంటూ ట్రంప్ మొదటినుంచీ చెబుతూనే ఉన్నారు. వలస విధానాన్ని మార్చేస్తాననీ, ప్రపంచంలోనే అత్యంత భారీ డిపోర్టేషన్ చేపడతాననీ హెచ్చరించారు కూడా. ఇప్పుడు అన్నంతపనీ చేస్తున్నారు. అమెరికాను స్వర్గధామంగా భావిస్తూ, అక్కడ ఉద్యోగావకాశాలు సంపాదించి, గ్రీన్ కార్డు సాధించి, అక్కడే స్థిరపడిపోవాలనేది అనేకమంది కల. వీలైతే సక్రమ మార్గంలో, లేనిపక్షంలో అక్రమంగా ఆ దేశంలోకి చొరబడేవారు ఏటా వేల సంఖ్యలోనే ఉంటారు. అక్రమంగా వలస వచ్చినవారు పిల్లల్ని కని, వారికి అమెరికా పౌరసత్వం లభిస్తే చాలనుకుంటారు. ఇప్పుడు ఇదే ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతోంది. అక్రమంగా తమ దేశంలోకి చొరబడి, తమ దేశీయుల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాకుండా, నేరాలకు ఘోరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు పెను సవాలుగా పరిణమిస్తున్నారన్న ట్రంప్ వాదన కాదనలేని సత్యం.దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారితోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడేవారిని నిర్బంధించే బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ట్రంప్ తన కత్తికి పదును పెట్టారు. ఆయన ఆదేశాల మేరకు రోజుకు రెండువందల మందికి పైగా అక్రమ వలసదారుల్ని గుర్తించి, వారిని వెనక్కి పంపే బృహత్ కార్యాన్ని ఇమిగ్రేషన్ అధికారులు నెత్తికి ఎత్తుకున్నారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలకు చెందిన అక్రమ వలసదారుల్ని వెనక్కు పంపిస్తున్నారు. బ్రెజిల్ వలసదారుల్ని కనీస సౌకర్యాలు సైతం లేని విమానంలో చేతులకు బేడీలు వేసి పంపిన వైనం వివాదాస్పదమైంది. ఇది మానవహక్కుల ఉల్లంఘనేనంటూ బ్రెజిల్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇలాంటి ఆందోళనలను, నిరసనలను ట్రంప్ లెక్కచేయడం సరికదా, అలాంటి దేశాలను నయానో భయానో బెదిరించి మరీ దారికి తెచ్చుకుంటున్నారు. తమ దేశానికి వలసదారుల్ని తీసుకొచ్చే అమెరికా విమానాలను అంగీకరించబోమంటూ ప్రతిఘటించిన కొలంబియాపై భారియెత్తున సుంకాలు విధిస్తామని హెచ్చరించడం ద్వారా డోనాల్డ్ ట్రంప్ ఆ దేశం మెడలు వంచగలిగారు.అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసేందుకు కంకణం కట్టుకున్న ట్రంప్, ఇందులో భాగంగా తాను అధ్యక్షుడైన తొలి రోజునే జన్మతః పౌరసత్వంపై వేటు వేశారు. పనిలోపనిగా అక్రమ వలసల బెడద ఎక్కువగా ఉన్న మెక్సికో సరిహద్దుల వద్ద జాతీయ అత్యయిక పరిస్థితిని విధించి, వలసల నిరోధానికి పదివేల మంది సైనికులను మోహరించాలని నిర్ణయించారు. అక్రమ వలసల పట్ల డెమోక్రాట్ల ఉదాసీన వైఖరిని ఎండగట్టడం ద్వారా ఎన్నికల్లో ఆయన ఎంతో లబ్ధి పొందారు. అంతమాత్రాన డెమోక్రాట్లు అక్రమ వలసలకు సానుకూలమని అనుకోవడానికి లేదు. దేశ వలస విధానాన్ని సంస్కరించాలని, అందుకు చట్టాల్లో మార్పు అవసరమన్నది వారి అభిప్రాయం.అక్రమ వలసల మాటున నేరగాళ్ల ముఠాలు అమెరికాలో తలదాచుకుంటున్నాయన్నది ట్రంప్ వాదన. వారిలో ఉగ్రవాదులు కూడా ఉన్నారని, వారివల్ల దేశభద్రతకు ముప్పు పొంచి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందులో వాస్తవం లేకపోలేదు. అమెరికాలో సగటున ఇంటికొకరు ఎలాంటి ఆధారాలు, పత్రాలు లేకుండా ఉంటున్నట్లు అంచనా.దేశ జనాభాలో ఐదు శాతం మంది అక్రమ వలసదారులేనని ఓ సర్వేలో తేలింది కూడా. ఇలా దేశంలో సుమారు 11 లక్షల మంది అక్రమంగా చొరబడి, తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివారిని వెనక్కు పంపడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. అయితే వలసల నిరోధానికి ఆయన చేపడుతున్న విధానమే ప్రస్తుతం ప్రపంచ దేశాల ఆగ్రహానికి కారణమవుతోంది.

## 4న విద్య కమిషన్ ప్రజా అభిప్రాయ సేకరణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:**ఈ నెల 4న మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర విద్యా కమిషన్ ద్వారా రాష్ట్ర నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్ కు బాధ్యతలు అప్పగించిందని, ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కళాశాల పిజి కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు , విద్యా నిపుణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను విద్యా కమిషన్ కు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.



మీదుగా హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించనున్నారు. అందుకోసం మనోహరాబాద్? కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టును ప్లాన్ చేశారు. దీనికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిల్లో భాగంగా.. సిరిసిల్ల సమీపంలో మానేరు నదిపై 2.4 కిలో మీటర్ల పొడవుతో భారీ రైలు వంతెన నిర్మించనున్నారు. దీనికి రూ.332 కోట్లు ఖర్చు కానుందని తెలుస్తోంది.ఈ వంతెన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం గోదావరి నదిపై పెద్దపెద్ద వంతెనలు ఉన్నాయి. ఇప్పుడు మానేరుపై నిర్మించే ఈ వంతెన వాటి సరసన చేరనుంది. విజయవాడలో కృష్ణా నదిపై నిర్మించిన రైలు వంతెన తరహాలో.. ఇనుప గర్డర్లతో దీన్ని నిర్మించబోతున్నారు. రైళ్లు వేగంగా వెళ్లినప్పుడు ఏర్పడే కంపన ప్రభావం పిల్లర్లపై చూపకుండా ఇనుప గర్డర్లు అడ్డుకుంటాయి. దీంతో అధికారులు ఈ డిజైన్‌కే మొగ్గు చూపారని తెలుస్తోందిమనోహరాబాద్? కొత్తపల్లి ప్రాజెక్టులో భాగంగా.. 10 కిలోమీటర్ల దూరంలోనే మిడ్ మానేరు ఉంది. అక్కడ బ్యాక్ వాటర్ ప్రభావం ఎక్కువ. అన్ని పరిస్థితులను పరిశీలించిన అధికారులు..గతంలో గరిష్టనీటిమట్టాన్ని పరిగణనలోకితీసుకుని.. అంత కంటే ఎక్కువ చేరినా రైలు మార్గానికి ఇబ్బంది కాని రీతిలో వంతెనకుడిజైన్ చేశారు. నదీ తీరంలోఉన్న గోపాలరావు పల్లి వద్ద వంతెన నిర్మాణం ప్రారంభమై.. సిరిసిల్ల వైపు అనుపురం గ్రామ పరిధిలో ల్యాండ్ అవుతుంది. ప్రయాణికుల రైళ్లు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వెళ్లినా ఇబ్బందికాకుండా ఈవంతెనను నిర్మించనున్నారు.ఈ వంతెన పనులను వెంటనే ప్రారంభించేలా సౌత్ సెంట్రల్ రైల్వే టెండర్లు పిలిచింది. గతంలో ఈ సెక్షన్ మధ్యలో భూ పరిహారం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో డిపాజిట్ చేయలేదు. దీంతో జాప్యం జరిగింది. ఇటీవల ఆ మొత్తం చెల్లించటంతో పనులు జరుగుతున్నాయి. సిరిసిల్ల వైపు లైన్ నిర్మాణం పూర్తయ్యేనాటికి.. వంతెన సిద్ధమయ్యేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకమని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఫారెన్ స్ట్రీట్ లో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీలోని పలువురు ఇండ్లలలో తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 బైక్ లు, 6 ఆటోలు, 4 కార్లు మొత్తం 60 వాహనాలు సిజ్ చేసినట్లు పేర్కొన్నారు. కాలనీ వాసులతో సీఐ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ త్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, స్పెషల్ పార్టీ సిబ్బందితో పాల్గొన్నారు.

## మున్సిపల్ లో పనిచేసే కార్మికులను సన్మానించిన 38వ డివిజన్ కార్పొరేటర్ కచ్చు రవి





**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** 38వ డివిజన్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను శాలువా కప్పి షీల్డ్ లను అందజేయడం జరిగింది కార్పొరేటర్ కచ్చు రవి మాట్లాడుతూ డివిజన్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణలో పారిశుద్ధ కార్మికులు సేవలు ఎనలేనివి అని 38వ డివిజన్ పనిచేసే వార్డ్ ఆఫీసర్, పారిశుద్ధ కార్మికులను మరియు మున్సిపల్ వాటర్ (టాప్)ఇచ్చే సిబ్బందిని ,వీధిలైట్లు అమర్చే సిబ్బంది, ఆర్పీలకు ,శానిస్పెక్టర్ ,జవాన్ కి అందరితో భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ లో పనిచేసే కార్మికులు డివిజన్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు



**జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా రానున్న 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామ పంచాయితీ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను అదేశించారు. ఫిబ్రవరి 1వ తేది నుండి 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులు, పైపులైను లీకేజీలు, కొత్త పైపులైన్లు ఏర్పాటు, గేట్ వాల్స్ లీకేజీలను గుర్తించి నివేదిక అందచేయాలని ఆదేశించారు. గ్రామాలలో మంచినీటికి సంబంధించి ఏదైనా సమస్య ఉండి మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా జరగకపోతే ప్రత్యామ్నయంగా గ్రామాలలోని ప్రైవేటు బోరు వెల్స్, బావులను గుర్తించాలని సూచించారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరాకు ట్యాంకర్లను పంపడానికి కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వేసవిలో సమస్య ఎదురైన గ్రామాల్లోనే కాక అన్నిచోట్ల నీటి పంపులు, పైపులను తనిఖీ చేస్తారని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి వచ్చే ఐదు నెలల పాటు నీటి సరఫరా సాగేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న అవాంతరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా గ్రామ, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నామని, ఈ కమిటీలతో పాటు అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గుర్తిస్తారని తెలిపారు. వీటిని పరిష్కరించడం ద్వారా నీటి సరఫరా ఇక్కట్లను అధిగమించేందుకు మిషన్ భగీరథ నీటి విజియోహంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, గతంలో మాదిరి సమస్యలు రాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరానికి శనివారం నుంచి 10వ తేదీ వరకు పరిశీలన చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులకు సన్మానం



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం ( టి పి ఎస్ యు ) ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించి ఉత్తమ పద్మశాలి ఉద్యోగులకు సన్మానం చేయడం జరిగింది.మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి ఉత్తమఉద్యోగులను సన్మానించిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పద్మశాలీయుల ఆరాధ్యదైవం మార్కండేయ జయంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవము వేడుకలలో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొందిన మరియు విశిష్ట సేవలకు ప్రశంసాపత్రాలను అందుకున్న పలు శాఖలు, సంస్థలో పనిచేస్తున్న పద్మశాలిలను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికై సింగరేణి సంస్థ ఆర్జీ2 జనరల్ మేనేజర్ చే సన్మానించబడిన ఓసి3 అసిస్టెంట్ సూపరింటెన్డెంట్ (క్లరికల్) గా పనిచేస్తున్న మెండే లక్ష్మయ్య-అనూష దంపతులు, సెక్యూరిటీ జమేదారుగా పనిచేస్తున్న వాయిలాల రమేష్-తిరుమలదేవి దంపతులను, 25 సంవత్సరాలుగా ఆక్టివ్ మైన్స్ రెస్క్యూ ట్రేనుడు పర్సన్ గా పనిచేస్తూ సిల్వర్ జూబ్లీ అవార్డు పొందిన హెడ్ ఓవర్మన్ ఎలిగేటి ఆనందం-సుజాత దంపతులు, ఓవర్మన్ పేరాల శ్రీనివాస్ మరియు పోలీస్ శాఖలో విశిష్ట సేవలకు పాలనాధికారిచే ప్రశంసాపత్రాలు పొందిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వోడ్నాల శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఆడెపు శారద, హెడ్ కానిస్టేబుల్ ఎలిగేటి మల్లేశం, కానిస్టేబుల్ వెంగళ అభిషేక్ ను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫోటో జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

మార్కండేయ వంశీయులైన పద్మశాలీలందరు ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని, వందలసంఖ్యలో పనిచేస్తున్న సంస్థ/శాఖలలో అత్యుత్తమ సేవలందించి మన పద్మశాలీయులు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికవ్వడం గర్వంగా ఉందని అన్నారు. మొదట మార్కండేయ ఫోటోకు పూలమాలతో పూజించి, జై మార్కండేయ స్మరణతో నినాదాలిచ్చి, మీఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, అసోసియేట్ అధ్యక్షులు తాటిపాముల రమేష్, ఉపాధ్యక్షులు మహేశుని వెంకటేశం, శ్రీమతి ఆడెపు శారద, సహాయ కార్యదర్శి బండి శ్రీనివాస్, చింతకింది రమేష్, కన్నం వెంకటేష్, తాటిపాముల కిషన్, గోనె విశ్వనాథం, కోట అశోక్, తాటిపాముల పోచాలు, మేన మహేందర్, బూర్ల వేణుగోపాల్, భీమయ్య సిరిపురం శ్రీధర్, భూలక్ష్మి సిహెచ్ రమేష్, బూర్ల నారాయణ, పృధ్వీరాజ్, సతీష్, రాజేశం తదితర పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ టికెట్..

### టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్న ఎన్ఎస్ యూఐ



**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** ఆల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్. నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చినందుకు జమ్మికుంట లో మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, మాట్లాడుతూ .నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులుగా ఉండి నిరంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యను అందిస్తూ ,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ లక్షాధి నిరుద్యోగ యువత ఉద్యోగాల్లో తన పాత్ర క్రియాశీలకమయినది..తను ఉపాధ్యాయులుగా ఉంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఆల్ఫోర్స్ సంస్థలను ప్రారంభించి కరీంనగర్ పేరును రెండు రాష్ట్రాలకు తెలియజెసిన నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంతే కాకుండా వేలాది నిరుపేదల విద్యార్థులకు ఉచిత విద్యను అందించి వాళ్ళ బ్రతుకులో వెలుగులు నింపారని ..అంతే కాకుండా 55 ఆల్ఫోర్స్ సంస్థలు నిర్మించి,పది వేల ఉపాధ్యాయులకు ఉద్యోగాలు ఇచ్చారని .. అంతేకాకుండా ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు తన వంతు సహాయం చేసి ప్రజల గుండెల్లోఉన్న నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించినందుకు మల్లికార్జున ఖార్గే ,రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి ,మహేష్ కుమార్ గౌడ్,, పొన్నం ప్రభాకర్ , బల్మూరీ వెంకట్, లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, సన్నీ , సీనియర్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు జియఉల్ అలీ, అజమాద, సోహల్, సమీర్ ,నరేష్ ,రాజేష్,బబ్బులు, మహేష్, సలీం,,తదితరులు పాల్గొన్నారు..

## మాజీ జెడ్పిటిసి గజ్జల వసంత మరణం తీరని లోటు

### గజ్జల స్వామి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్





**పెగడపల్లి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** పెగడపల్లి మండల మాజీ జెడ్పిటిసి గజ్జల వసంత మరణం తీరని లోటని సిపిఐ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన మృతురాలైన మాజీ జెడ్పిటిసి గజ్జల వసంత భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గజ్జల స్వామి కుటుంబాన్ని శనివారం ఇరుగురాల భూమేశ్వర్ పరామర్శించారు. గజ్జల వసంత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ.... విప్లవ ఉద్యమంలో పనిచేసిన వామపక్ష భావజాలం కలిగినటువంటి గజ్జల వసంత తన నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిందని, మాజీ జడ్పిటిసి గజ్జల వసంత మరణం చాలా బాధాకరమని, ఆమె మృతి పేద ప్రజలకు తీరని లోటని, దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి ఆమె త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆమె మృతి పట్ల ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, మండల కన్వీనర్ బొమ్మన పురుషోత్తం, మాజీ ఎంపిటిసి ఆత్మకూరి చందు, జుట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ముర్ము పై సోనియా , రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎస్టి మోర్చా నిరసన..



**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** రాష్ట్రపతి ముర్ము పై కాంగ్రెస్ అధినేత, ప్రతిపక్ష నేత రాహుల్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై కరీంనగర్ జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగాబిజెపి ఎస్టి మోర్చా నేతలు, ఇతర నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి రాహుల్ గాంధీ , సోనియా గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్టా రాజ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంపై లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్, సోనియా గాంధీ స్పందించిన తీరు సరికాదన్నారు. రాష్ట్రపతి ప్రసంగం 'వెరీ బోరింగ్. నో కామెంట్' అని రాహుల్ అంటే సోనియా గాంధీ 'పూర్ లేడీ. చదివీ చదివీ చివరకు అలసిపోయారని, అంత చదవాల్సింది కాదని విడ్డూరంగా , హేళనగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలోనే అత్యున్నతమైన రాజ్యాంగ పదవి రాష్ట్రపతి హోదాలో ముర్ము ఉన్నప్పటికీ అగౌరపరిచేలా , కించపరిచేలా రాహుల్ గాంధీ సోనియాగాంధీ వ్యాఖ్యలు చేయడంసిగ్గుచేటన్నారు.ఆదివాసీలను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు. ఇప్పటికైనా రాహుల్ , సోనియా లు బుద్ధి మార్చుకొని తక్షణం రాష్ట్రపతికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఈ విషయాన్ని ఇంతటితో విడిచిపెట్టమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఇట్టి నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్, కొడిత్యాల సురేష్, మామిడి చైతన్య, రమేష్, సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు సుబ్బులు బిజిలి సారయ్య, అనిల్ , జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ , నాయకులు రవి నాయక్ , లోకిని శ్రీనివాస్ కట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# మాటలకందని భావం 'ఛావా'



"ఛావా' సినిమా కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమించాను. యుద్ధవిద్యలు, గుర్రపుస్వారీలో శిక్షణ తీసుకున్నా. ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో పరకాయ ప్రవేశం చేయడం అన్నింటికంటే పెద్ద సవాలుగా అనిపించింది' అన్నారు బాలీవుడ్ అగ్ర హీరో విక్కీకౌశల్. ఆయన కథానాయకుడిగా నటించిన చారిత్రక చిత్రం 'ఛావా'. మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకుడు. రష్మిక మందన్న కథానాయికగా నటించింది. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం చిత్ర బృందం హైదరాబాద్‌కు విచ్చేసింది. ఈ సందర్భంగా విక్కీకౌశల్ మాట్లాడుతూ 'ఈ సినిమా ద్వారా నిజమైన యోధుల కథను చెబుతున్నందుకు ఆనందంగా ఉంది. ఇలాంటి పాత్ర పోషించే అవకాశం జీవితంలో ఒకేసారి వస్తుంది. ఇది నా అదృష్టం. రెహమాన్ సంగీతం సినిమా స్థాయిని మరింత పెంచింది' అన్నారు. రష్మిక మందన్న మాట్లాడుతూ 'ఈ కథలో మాటలకందని భావం, దైవత్వం, అంతులేని ప్రేమ ఉంటాయి. అందుకే ఈ సినిమా చేయాలని నిర్ణయించుకున్నా. ఈ సినిమా చూసిన ప్రతీసారి కన్నీళ్లొచ్చేవి. విక్కీకౌశల్ గొప్ప నటుడు. ఆయన పక్కన ఉంటే ఓ మ్యాజిక్‌లా అనిపిస్తుంది. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను తప్పకుండా మెప్పిస్తుంది' అని చెప్పింది.

# తెలుగు సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నా నటుడు డైరెక్టర్ కళాతపస్వి కె.విశ్వనాథ్

## -నేడు ఆయన వర్ధంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని ): కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడుగా కూడా తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేజీలను ఏర్పరచుకున్నారు.. విశ్వనాథ్ గారి పూర్తి పేరు కాశీనాధుని విశ్వనాథ్.. ఈయన గుంటూరు జిల్లా రేపల్లెలో 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఇక ఈయన విద్యాభ్యాసం మొత్తం అక్కడే హిందూ కాలేజీలో చదివారట. మొదట వారాహి స్టూడియోలో సౌండ్ ఆర్టిస్టుగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈయన టాలెంట్ను నాగేశ్వరరావు గారు గుర్తించి ఆత్మగౌరవం అనే సినిమాతో డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించారు. ఆ తర్వాత ఈయన కెరియర్లో మలుపు తిప్పిన చిత్రం సిరిసిరిమువ్వ దీంతో ఈయన ప్రతిభ బయటికి వచ్చిందని చెప్పవచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెలుగు తెరకు అందించారు విశ్వనాథ్ గారు.తెలుగు చిత్ర పరిశ్రమకు ఇంతటి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్ 50కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు ఈయన. జాతీయ పురస్కారం గెలుచుకొని తెలుగు సినీ పరిశ్రమలోనే ఒక చరిత్రను సృష్టించారు. ఈయన కెరియర్లో స్వాతిముత్యం స్వయంకృషి శుభలేఖ తదితర చిత్రాలు అందర్నీ ఆలోచింపజేసేలా కనిపిస్తూ ఉంటాయి. 2016లో ఈయన దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు.. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారంతోపాటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈయన 92 సంవత్సరాల వయస్సు లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఫిబ్రవరి 2, 2023 గురువారం రోజున హైదరాబాదులోని ఒక ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి ఈయన మరణించారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి

**నర్సంపేట యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 50 లక్షల కోట్ల బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిందని ఖనిజాభివృద్ధి మాజీ డైరెక్టర్ నాడేం శాంతి కుమార్ విమర్శించాడు. ఆర్థిక నిధులు సమకూర్చే త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్, మరింత విస్తరణ కొరకు మెట్రో ప్రాజెక్టు గురించి,పెండింగ్ లో ఉన్న అనేక ప్రాజెక్టుల గురించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం చాలా బాధాకరమన్నారు.తెలంగాణ రాష్ట్రం పై కేంద్ర ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ లాగ ఉండన్నారు.మన దేశ జనాభాలో78 శాతం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజానీకానికి అవసరమున్న ప్రభుత్వ పథకాలను ప్రస్తావన లేకుండా, కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూరే విధంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమాత్రం అట్టడుగు వర్గాలకు చేయూతనిచ్చే విధంగా లేదన్నారు. పేద కుటుంబాలు అభివృద్ధిలోకి రావాలని సంకల్పించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకున్న కీలక మైన ప్రభుత్వ పథకాలైన విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలకు ఆర్థికపరమైన నిధులను కేటాయించారని తెలిపారు.ఆ రంగాలను అభివృద్ధిలోకి తీసుకువచ్చినాడు పెదవర్గాలకు న్యాయం చేకూరుతుందని అన్నారు.

# మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01,:** కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం సందర్శించారుక్యాంటీన్లో అందజేస్తున్న సేవలను గుర్తించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.కార్యకర్తలతో కలిసి క్యాంటీన్ లో భోజనం చేశారు.మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మహిళలకు సూచించారు.స్వశక్తిపై ఎదగాలనుకునే మహిళలకు ప్రభుత్వం చేయూతనందిస్తోందని తెలిపారు.స్వశక్తి క్యాంటీన్ ను ప్రారంభించి ఆదర్శంగా నిలిచిన క్యాంటీన్ నిర్వాహకులను అభినందించారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు

**యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 01, రామగుండం :** గోదావరిఖని లోని సింగరేణి హైస్కూల్ సెక్టార్ -2 నందు హైస్కూల్ విద్యార్థు లకు, మండలం న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమం గౌరవనీయులైన జిల్లా అడిషనల్ మరియు సెషన్స్ జడ్జి టి.శ్రీనివాసరావు. నిర్వహించారు.ఈ సదస్సు లో విద్యార్థులకు అనేక విషయాలలో ప్రేరణ అవగాహన కలిగించే స్ఫూర్తిదాయక విషయాలను తెలియజేశారు.వారి కూతురు జీవన్ గ్లోరీ మరియు కుమారుడు తరుణ్ పాల్ సైతం పాల్గొని విద్యార్థులకు సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమం లో సోషల్ వర్కర్ శ్రీ మిట్టపల్లి శంకర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు స్వర్ణలత, రాధిక ,శ్రీలత,సుజాత తదితరులు పాల్గొన్నారు.




# స్త్రీజాతికి ఆయనిచ్చిన గౌరవం ఇది..



పెళ్లి తర్వాత అమ్మాయిల ఇంటిపేర్లు మారటం.. తమ పేర్ల వెనుక భర్తల పేర్లు యాడ్ అవ్వడం ఎప్పట్నుంచో వస్తున్న ఆనవాయితీ. అయితే.. వరలక్ష్మి శరత్‌కుమార్ భర్త అయిన నికోలయ్ సచ్‌దేవ్ ఆ ఆనవాయితీని బ్రేక్ చేశారు. తాజాగా తన పేరును 'నికోలయ్ సచ్‌దేవ్ వరలక్ష్మీ శరత్‌కుమార్'గా మార్చుకొని చర్చనీయాంశంగా నిలిచారాయన. ఈ విషయంపై రీసెంట్‌గా వరలక్ష్మి మాట్లాడుతూ 'పెళ్లి తర్వాత నా జీవితంలో వచ్చిన మార్పేం లేదు. అయితే.. నా భర్త నికోలయ్ జీవితం మాత్రం మారింది. నాకోసం ఆయన హైదరాబాద్ షిఫ్ట్ అయ్యారు. తన పేరులో నా పేరును కలుపుకొని నికోలయ్ సచ్‌దేవ్ వరలక్ష్మి శరత్‌కుమార్‌గా మారారు. కెరీర్ పరంగా నేను ఇంకా ఎంతో సాధించాలనే ఆరాటం, తపన ఆయనలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. వర్క్ విషయంలో నాలో స్ఫూర్తి నింపుతున్నాయన. నిజానికి నాకు పెళ్లిపై పెద్ద సదాభిప్రాయం లేదు. కానీ నికోలయ్ పరిచయంతో నా అభిప్రాయం మారింది. పెద్ద అంగీకారంతో ఓ మంచి మనిషిని పెళ్లి చేసుకున్నందుకు గర్విస్తున్నాను. తన పేరులో నా పేరును కలుపుకోవడంలో నాపై ఆయనకున్న ప్రేమ, స్త్రీజాతికి ఆయనిచ్చే గౌరవం తేటతెల్లమవుతున్నది.' అంటూ భావోద్వేగానికి లోనయ్యారు వరలక్ష్మి శరత్‌కుమార్.

# 'తండేల్' ప్రీ రిలీజ్ ఈవెంట్.. ఫ్యాన్స్‌కి అనుమతి లేదు



నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్. మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తండేల్ ప్రీ రిలీజ్ వేడుకను నేడు హైదరాబాద్‌లో నిర్వహించబోతుంది. అయితే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరుకాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పలు జాగ్రత్తలు తీసుకుంటుంది చిత్రయూనిట్. ఈ వేడుకకు అల్లు అర్జున్ రానుడంటంతో అభిమానులకు అనుమతి లేదని తెలిపింది. సినిమా బృందం తప్ప బయటి వారు ఎవరు ఈ సినిమా వేడకకు రాకుండా జాగ్రత్తలు తీసుకోబోతున్నట్లు సమాచారం. పుష్ప 2 సినిమా సమయంలో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. మరోవైపు అల్లు అర్జున్ చాలా రోజుల తర్వాత ఒక సినిమా వేడుకలో పాల్గొనబోతున్నాడు. పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో అరెస్ట్ అయిన అల్లు అర్జున్ ఆ తర్వాత బెయిల్ మీద బయటికి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన అనంతరం మీడియా ముందుకు రావడం చాలా తగ్గించాడు అల్లు అర్జున్. తాజాగా ఆయన తన తండ్రి నిర్మాణంలో వస్తున్న సినిమా ఈవెంట్‌కి గెస్ట్‌గా హాజరుకాబోతున్నాడు.

# మొనాలిసాకు మొదటి అవకాశం



ఇటీవల సోషల్ మీడియాలో ప్రముఖంగా వినిపించిన పేరు మోనాలిసా. మహాకుంభమేళాలో పూసలమ్మిన ఈమె ఓవర్ నైట్‌స్టార్‌గా మారిపోయింది. ఎక్కడ చూసినా ఆమె ఫొటోలు, వార్తలే కనిపించాయి. ఈ తరుణంలోనే మోనాలిసాకు సినిమా ఆఫర్లు అంటూ పలు వార్తలు కూడా హల్‌చల్ చేశాయి. ఈ నేపథ్యంలో తన తర్వాతి మూవీలో అవకాశం ఇస్తానని బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఇటీవల ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన మధ్యప్రదేశ్, ఇండోర్‌లోని ఖర్గోన్ జిల్లా మహేశ్వర్ లోని మోనాలిసా ఇంటికి వెళ్లారు. 'ది డైరీ ఆఫ్ మణిపూర్' చిత్రంలో నటించేందుకు ఆమె నుంచి అంగీకార పత్రంలో సంతకం తీసుకున్నారు. సినిమా షూటింగ్‌కి ముందు ముంబైలో యాక్టింగ్ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని డైరెక్టర్ సనోజ్ మిశ్రా సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.